ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 12, ఆగష్టు 2025
16 పేజీలు



# అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

16వ పేజీలో...



ఆర్ఎంపీల తరహాలో ఇప్పుడు ఆరోగ్య మిత్ర సేవలు డబ్బుకు దాసోహం అవుతున్నాయి. ఎవరు డబ్బు ఆశ చూపితే ఆయా ప్రైవేట్ ఆసుపత్రులకు కేసులను పంపిస్తూ అందిన కాడికి దండుకుంటున్న వ్యవస్థ ఇప్పుడు ఆరోగ్యశ్రీ పరిధిలో సేవలు అందించాల్సిన ఆరోగ్య మిత్రులు అడ్డదారులు ఎంచుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ కింద రోగులకు సేవలు అందించాల్సిన ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఆరోగ్య శ్రీ హెల్ప్ డెస్క్ ఆరోగ్య మిత్ర బృందం తమ సేవలు నిరుపేదలు, అట్టడుగు వర్గాలకు ఆరోగ్యశ్రీ పరిధిలో ఉన్న రోగులకు ఉచితంగా తమ సేవలు అందించాల్సి ఉండగా అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ఉండటం తీవ్ర చర్చిని అంశంగా మారింది. ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయాల్సిన ఆసుపత్రికి ఎవరైనా పేషంటు వస్తే వారి వివరాలు తెలుసుకొని అందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ మెరుగైన వైద్య సేవలు ఉచితంగా ఎలా పొందాలో రోగి వారి బంధువులకు అందివ్వాల్సి ఉంటుంది. కానీ ఎవరైనా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చారంటే చాలు వారి వివరాలు తెలుసుకొని ఆరోగ్యం శ్రీ పరిధిలోకి వచ్చే కేసులను కూడా కొందరు ఆరోగ్య మిత్రులు వారికి నచ్చిన ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు.

ఖమ్మం, ప్రభాతవార్త:

# అడ్డదారిలో.. ఆరోగ్య మిత్ర

**ప్రైవేట్ ఆస్పత్రులకు కేసులు పంపిస్తూ సొమ్ము చేసుకుంటున్న కేటుగాళ్లు**

**ఆరోగ్యశ్రీ సేవలకు విఘాతం**

పలాని గ్రామం నుంచి పలాని కేసు వచ్చిందని ఆ కేసు మీ ఆస్పత్రికి పంపిస్తున్నామని ముందుగానే సమాచారం అందిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో కేసు వచ్చాక వైద్యం పొంది తిరిగి ఇంటికి వెళ్లే వరకు ఆరోగ్య మిత్రులు ఆ కేసు వివరాలను ఎంత ఖర్చు

16 లో..




2 లో..

# వైయస్సార్ కలల ప్రాజెక్టుకు.. జీవం పోయండి

ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు కొర్స.నరసింహమూర్తి

తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కొర్స నర్సింహామూర్తి

ఆదివాసీ రైతులకు వ్యవసాయ బోర్లు, త్రీ పేస్ కరెంట్ ఇవ్వాలని వినతి

"జైకిసాన్ ఎత్తిపోతల ప్రాజెక్ట్" ని పునరుద్ధరించాలని అభ్యర్థన

భద్రాద్రి జిల్లా చిన్న నీటిపారుదల ఎత్తిపోతల పథకాలపై చర్చ

షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలు సాగులో ఉన్న భూములకు అసైన్మెంట్ చేయాలని వినతి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో ఏళ్లగా సాగు నీటి కష్టాలు పడుతున్న రైతుల వెతలు తీర్చాలని ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో రైతులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని హైదరాబాద్ లోని బూర్గుల రామకృష్ణారావు భవనంలో తన కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు చేసి బహుళ జాతి కంపెనీల చేతిలో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి




రైల్వే స్టేషన్ కనుమరుగైతే ప్రజలకు కష్టాల తిప్పలు....

దొరలు, పటేళ్లు, పట్వారీల పేరు సమిసిపోయేనా....

మూసివేతను నిలిపివేయాలంటూ ఆయా ప్రాంతాల ప్రజలు విజ్ఞప్తి..

# 85 ఏళ్ల నాగులవంచ చరిత్ర.. ముగిసినట్లేనా?

చింతకాని, ప్రభాతవార్త

దేశానికి స్వాతంత్రం రాక మునుపు నుండి ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాన్ని కల్పించిన నాగులవంచ రైల్వే స్టేషన్ కొంతమంది అధికారుల నిర్లక్ష్యపు విధానంతో మూతపడనుంది.. నాటి కాలపు పటేల్ పట్వారి వ్యవస్థలతో రాజుల కాలం నాటి రాచరికపు పరిస్థితులతో అభివృద్ధి చెందిన నాగులవంచ ప్రాంతం బ్రిటిష్ పాలకుల ఆదేశాలతో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయబడి ప్రయాణికులకు సేవలను అందిస్తూ వచ్చింది... కరోనా దెబ్బకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయిన



2వ పేజీలో...

నేపథ్యంలో రైల్వే శాఖ అరకొరగా గుర్తించి నిలుపుదల చేసే ప్యాసింజర్ రైళ్లు రద్దు

# వైయస్సార్ కలల ప్రాజెక్టుకు జీవం పోయండి

(మొదటి పేజీ తరువాయి..)

సహాయ సహకారాలు అందించి, విత్తన కంపెనీల మెడలు వంచి, నష్టపరిహారం ఇప్పించినందుకు కృతజ్ఞతగా కొర్స నర్సింహా మూర్తి విత్తనోత్పత్తి సాగుతో నష్టపోయి పరిహారం పొందిన రైతులు మీ సేవలు మరువలేనివని కోదండ రెడ్డిని ప్రశంసించారు."జై కిసాన్ ఎత్తిపోతల పథకం" పునరుద్ధరణకు కృషి చేయండి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలంలోని టి.కొత్తగూడెం గ్రామ పరిధిలో ఉన్న "జై కిసాన్ ఎత్తిపోతల పథకం" పునరుద్ధరణకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం,రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స. నరసింహమూర్తి కోరారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం టి.కొత్తగూడెం, భీమవరం,చేగర్షల,ములుగు జిల్లా మంగపేట మండలంలోని అక్కినేపల్లి మల్లారం రైతులకు ఉపయోగబడే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో "జై కిసాన్ ఎత్తిపోతల పథకం మంజూరుకి 2006 సంవత్సరంలో సుమారు 1930 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా నిర్మాణం చేపట్టారన్నారు.2008 సంవత్సరం నుండి స్థానిక రైతులకు సేవలందించిన జై కిసాన్ ఎత్తిపోతల పథకం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సరైన నిర్వహణ లేక నిరక్ష్యాన్లికి గురిఅయిదన్నారు.జై కిసాన్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ ని పునరుద్ధరణ చేయాలని కోదండరెడ్డి ని కోరిన వెంటనే సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి సమస్య పరిష్కరించాలని రాష్ట్ర ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.వారం రోజులలోగా పినపాక మండలం, టి.కొత్తగూడెం లో జై కిసాన్ ఎత్తిపోతల పథకం స్థితిగతులపై నివేదిక అందజేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.గిరిజనులకు అసైన్మెంట్ పట్టాలు ఇప్పించండి.విదేశీ విత్తనోత్పత్తి కంపెనీల చేతిలో మోస పోయిన రైతులకు ఐదు కోట్ల రూపాయల పైగా నష్టపరిహారం ఇప్పించినందుకు గ్రామాల్లో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కోదండ రెడ్డికి రైతులు తెలిపారు. నిజమైన రైతు ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని కొనియాడారు. వ్యవసాయ మంత్రి తుమ్మల, జిల్లా మంత్రి సీతక్క మొక్కజొన్న విత్తన ఉత్పత్తి రైతులకు న్యాయం జరిగేలా చేశారని అన్నారు.భద్రాద్రి,ములుగు జిల్లాల్లో దశాబ్దాలుగా ఆదివాసీ రైతులు భూములను సాగు చేస్తూ ఉన్న వారికీ గత ప్రభుత్వాలు పట్టాలు ఇవ్వలేదని కోదండ రెడ్డి ముందు కొందరు రైతులు వాపోయారు.ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న వ్యవసాయ భూమికి పట్టాలు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు అయిన రైతు భరోసా,రైతు భీమా,వ్యవసాయ రుణాలు అందడం లేదన్నారు. బ్యాంక్ రుణాలు కూడా రాకపోవడంతో దళారుల దగ్గర అధిక వడ్డీలకు తెచ్చుకొని అప్పుల పాలు అవుతున్నారని తెలిపారు.అసైన్మెంట్ చేసి పట్టాలు ఇవ్వాలని ఆయన్ని కోరినారు.

# 85 ఏళ్ల నాగులవంచ చరిత్ర ముగిసినట్లేనా....?

(మొదటి పేజీ తరువాయి..)



చేయడంతో సుమారు పదివేల జనాభాతో పాటు 20 కి పైగా గ్రామాల ప్రజలకు ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన నాగులవంచ స్టేషన్ రైలు ఆగకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ తర్వాత పునరుద్ధరించబడి నడుస్తున్న పుష్పుల్ ప్యాసింజర్ రైళ్లు మాత్రమే ఆగుతున్న క్రమంలో ఇటీవల కాలంలో స్టేషన్ టికెట్ రాబడి పేరుతో ఒకరిద్దరి అధికారులు చూపిన అత్యుత్సాహం ఈ స్టేషన్ రాబడి లేదన్న కారణాన్ని సాకుగా చూపుతూ ఎత్తివేసేందుకు సిఫారసు చేయడం ఈ ప్రాంత ప్రజలకు ప్రయాణికులకు విద్యార్థులకు ప్రత్యేకించి నిరుపేదలు కూలీలకు ఆందోళనను ఆవేదనను మిగిల్చింది. స్వాతంత్ర సంగ్రామం అనంతరం జరిగిన నిజాం ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమాలకు కేంద్ర బిందువుగా చరిత్రలో తనకంటూ స్థానాన్ని పొందిన నాగులవంచ నేడు పాలకుల నిరక్ష్యాన్లికి గురికావడంతోపాటు ప్రస్తుతం అధికారుల అనాలోచిత చర్యలకు చరిత్రలో తనకున్న స్థానాన్ని కోల్పోయి కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది.

టికెట్ ఆదాయం లేదన్న కారణం చూపుతూ రైల్వే కమర్షియల్ విభాగానికి చెందిన అధికారులు ఇచ్చిన సిఫారసులతో రైల్వే శాఖ నాగులవంచ రైల్వే స్టేషను ఎత్తివేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎం ద్వారా ఉత్తర్వులు వెలవడంతో నాగులవంచ తో పాటు సమీప 30 గ్రామాల ప్రజలు చింతకాని మండలానికి చెందిన రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు రైల్వే శాఖ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నాయి. బ్రిటిష్ కాలంలో ఏర్పాటుచేసిన ఈ రైల్వే లైన్ ద్వారా బ్రిటిషర్లతోపాటు నాటి పటేల్ పట్వారి వ్యవస్థ రాచరికపు పోకడలు కలిగిన కుటుంబాల పాలన కు చెందిన పెద్దలు నాగులవంచ రైల్వే స్టేషన్ ని కేంద్రంగా ఏర్పాటు చేసుకొని ప్రయాణాలతో పాటు వర్తక వ్యాపారం వ్యవహారాలను నిర్వహించేవారు అని చరిత్ర సాక్ష్యం. ఒక్క కలం పోటుతో85 సంవత్సరాలు చరిత్ర కలిగిన నాగులవంచ రైల్వే స్టేషన్ కనుమరుగవుతున్నడ తో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నైజం కాలంలో ఈ రైల్వే స్టేషన్ ద్వారానే ఆనాడు వరంగల్లు జిల్లా కేంద్రంగాఇల్లందు ,మహబూబాదు, ఖమ్మం, సత్తుపల్లి ,పాలేరు, మదిర, మోటమర్రి, జగ్గయ్యపేట, బోనకల్ ,డోర్నకల్ ప్రాంతాల ప్రజలకు మధిర తర్వాత విద్య నిలియంగా ఉండి పై చదువులు నాగులవంచ కేంద్రంగా ఉండేది. గ్రామానికి చెందిన గడ్డం సీతారామరెడ్డి కుమారులు గడ్డం ఉపేందర్ రెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగులవంచలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ నీ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా నాగులవంచలో అప్పటినుండి ప్రభుత్వ హాస్టల్ సదుపాయము కల్పించారు అనేక మంది ని ఉన్నత శిఖరాలను నిలిపిన చరిత్రలో నాగులవంచ రైల్వే స్టేషన్ ది కీలక భూమిక అనడంలో అతిశయోక్తి లేదు. నైజం పాలనలో తెలంగాణ ప్రాంతంలో ప్రత్యేక చరిత్రగలిగిన ఈరైల్వే స్టేషన్ మూసివేయటం అనేది చారిత్రాత్మకత తప్పిదమే అవుతుంది. గ్నత కంటే ప్రస్తుతం పెరిగిన రవాణా అవసరాలు అభివృద్ధి చెందుతున్న రైల్వే కారిడార్లు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న రైల్వే స్టేషన్ ను ఆధునికరించడంతోపాటు ప్యాసింజర్ ఎక్స్ప్రెస్ రైలు నిలుపుదలను చేయడం ద్వారా ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాలకు చెందిన ప్రజలకు సౌకర్యవంతంగా ఉండనున్నదన్న ఆశల ఊహలకు రైల్వే అధికారులు విడుదల చేసిన ప్రకటన ఆశనిపాతంగా మారింది.నాగులవంచ రైల్వే స్టేషన్ సుమారుగా 30 గ్రామాలు ప్రజలు ఈ స్టేషన్ పైన ఆధారపడి ప్రయాణిస్తున్నారు నాగులవంచ పాతర్లపాడు పొద్దుటూరు రామాపురం సీతంపేట చిన్న మండవ గోవిందపురం లక్ష్మీ ్మపురం ఇలా అనేక గ్రామాలు ప్రజలు కొన్ని వేల క్రితం రోడ్డు మార్గం కూడా సరిగా లేని సమయంలో రైలు మార్గం పైనే ఆధారపడి ప్రయాణించేవారు ఈ గ్రామాల నుండి విద్యార్థులు కాలేజీలకు వెళ్లడానికి రైలు పైనే ఆధారపడి ఉండేవాళ్ళు విజయవాడ భద్రాచలం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లడానికి ఈ స్టేషన్ చాలా ప్రాముఖ్యమైనది ఈ గ్రామ ప్రాంతాల నుండి ఉపాధి కోసం కూలీలు రైల్లో ప్రయాణించి జీవనోపాధి గడిపేవారు . గడిచిన మూడేళ్లుగా మూడో లైన్ నిర్మాణం ఈ స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తం చేస్తున్న పనుల నేపథ్యంలో ప్రయాణం చేసే ప్రయాణికులకు స్టేషన్లో టికెట్లు ఇవ్వపోవడంతో ఈ స్టేషన్లో ఎక్కిన ప్రయాణికులు మధిర ఖమ్మం స్టేషన్ లో టికెట్ చెకింగ్ లో ఇబ్బంది పడటంతో ఎవరు కూడా రైలు ఎక్కటానికి ముందుకు రావడం లేదనేది ప్రజలు వెల్లడిస్తున్న విషయం. అసలు టిక్కెట్లే ఇవ్వని పరిస్థితుల్లో స్టేషన్ ఆదాయం ఎట్లా వస్తుందనేది రైల్వే అధికారులు గుర్తించకపోవడం శోచనీయం.తక్షణమే రైల్వే శాఖ కమర్షియల్ విభాగం ఇచ్చిన రిపోర్టు ను పునః పరిశీలించి రైల్వే స్టేషన్ లో ప్యాసింజర్ సర్వీసులను ఎక్స్ప్రెస్ రైలు స్టాప్ ను ఏర్పాటు చేయాలని, చింతకాని మండలం ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు రైల్వే అధికారులను కోరుతున్నారు. అలాగే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి తక్షణమే స్పందించి నాగులవంచ రైల్వే స్టేషన్ పునరుద్ధరించేలా రైల్వే అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతున్నామని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు అన్ని వర్గాల ప్రజలు పేర్కొనడం రైల్వే స్టేషన్ ఆవశ్యకతను చెప్పకనే చెప్తుంది.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

**భువనగిరి ఆగస్టు 11 ప్రభాతవార్త:** ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 45 అర్జీలను, జిల్లా కలెక్టర్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి,స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 30,జిల్లా పంచాయతీ 4, జిల్లా గ్రామీణ అభివృద్ధి 2, సంక్షేమ శాఖ , ఎస్సీ కార్పొరేషన్, వైద్య, మున్సిపాలిటీ, రోడ్లు!! భవనాలు మత్య, గ్రౌండ్ వాటర్, మైనింగ్, వ్యవసాయ, శాఖలకు ఒక్కొకటి చొప్పున ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేర నియత్రణలో మహిళా పోలీస్ సిబ్బంది అన్ని విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలి

## జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఆగస్టు 11




జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న మహిళా పోలీసు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీలు, వారికి ఎదురయ్యే సమస్యలు, పురుష సిబ్బందితో సమానంగా విధులు నిర్వర్తిస్తే ఎదురయ్యే సమస్యలు,కుటుంబ తరుపున సమస్యల పై అడిగి తెలుసుకోనీ SHE leads - NALGONDA believes అనే నినాదం తో నూతన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ సిబ్బంది పోలీస్ స్టేషన్ లలో రిసెప్షన్, రికార్డు వర్క్, CCTNS, టెక్ టీమ్, ఇతర పోలీస్ స్టేషన్ లో విధులతో పాటు బయట డ్యూటీ లు కమ్యూనిటీ పోలిసింగ్ ప్రోగ్రాం, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్, పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, క్రైమ్ డ్యూటీ లు, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, బందోబస్త్ డ్యూటీ లు మెన్ తో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు. మహిళా సిబ్బంది కి సెల్ఫ్ డిఫెన్స్ పైన శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు.ఈ సమావేశం తిలీశి మోనిక , అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్.బి సీఐ రాము, జూశిలీ ది। కరుణాకర్, ళి। సంతోష్,సబ్ ఇన్స్పెక్టర్ లు, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

# రమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక ర్యాంపును కేటాయించాలి

**కామేపల్లి,ఆగస్టు 11 ప్రభాత వార్త:**

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్, ఖమ్మం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురా లు ధరావత్ జ్యోతిబాయ్, ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షురాలు తేజావత్ స్వాతి బాయ్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కొరకు లబ్ధిదారులకు అందుబాటులో ఉన్న ఇసుక ర్యాంపును కేటాయించాలని లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ఉచితంగా ఇస్తున్న ఇసుక ను ముదిగొండ మండలంలో



ర్యాంపును కామేపల్లి మండల లబ్ధిదారుల కు కేటాయించడం జరిగిందని తెలిపారు. అయితే ముదిగొండ గంధసిరి ర్యాంపు వద్ద నుండి కామేపల్లి మండలానికి లబ్ధిదారులకు చాలా కష్టంగా ఉందని తెలిపారు. పైగా చాలా ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ మూ డు రోజుల్లో మారుస్తామని తెలియజేసినట్లు ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు తెలిపారు. భద్రాచలం ప్రాంతం నుండి వైరాకు రవాణా చేసి అక్కడ నుండి కామేపల్లి మండలాలకి పంపించడం జరుగుతుంద న్నారు. ట్రాక్టర్ తో కాకుండా 12 చక్రాల లారీల ద్వారా ఇసుక ను లబ్ధిదారులకు తరలించేం దుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పెదావత్ రాందాస్ నాయక్, జిల్లా నాయకుడు బానోత్ బద్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసమే మన విజయానికి మూలం..




**ఆలేరు ఆగస్టు 11 ప్రభాతవార్త**

మ్తన ఆత్మవిశ్వాసమే మన విజయానికి మూలమని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు పూజ్య స్వామి బోధమయానందజీ మహరాజ్ అన్నారు. సోమవారం ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయంలో స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ“ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. విద్యార్థులు స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వివేకానంద ఎన్నో కష్టాలను అధిగమించి అమెరికా వెళ్లి అక్కడ విశ్వమత మహా సమ్మేళనంలో పాల్గొని తన అమూల్యమైన సందేశాన్నిచ్చి ప్రపంచం తన పాదాల చెంత మోకరిల్లే విధంగా చేసాడని ఆయన అన్నారు. విద్యార్థులు వివేకానంద స్ఫూర్తితో జీవితాన్ని మలుచుకుని ఉత్తమ విద్యార్థులుగా, ఉత్తమ పౌరులుగా ఎదగాలని స్వామీజీ ఆకాంక్షి ంచారు. దేశభక్తి కలిగి జీవించాలని ఉద్బోధించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను వివేకానంద చూపిన మార్గంలో నడిపించాలని సూచించారు. తాను జీవించిన అతి కొద్ది కాలంలోనే వేయి సంవత్సరాల వరకు చైతన్యాన్ని నింపేలా జ్ఞానాన్ని అందించారని తెలిపారు. మహాత్మాగాంధీ లాంటి దేశభక్తులు సైతం వివేకానంద స్ఫూర్తిని పొందారని చెప్పారు. విద్యాలయంలో ఆవిష్కరించబడిన ఆయన విగ్రహాన్ని ప్రతిరోజు దర్శించుకొని విద్యార్థులు మంచి ఫలితాలను సాధించవచ్చని అన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రాంత స్వావలంబి భారత్ అభియాన్ కన్వీనర్ జి. రమేశ్ గౌడ్ మాట్లాడుతూ. విద్యార్థులు వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. పాఠశాల ప్రధానాచార్య బండిరాజుల శంకర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్షి ్మ, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, వి.స్వాతి, ఎం. మోనిక, ఆర్. పద్మలత పూర్వ విద్యార్థులు సుంకరి సృజన్, పత్తి ఆదర్శ్ , డా. పోరెడ్డి రంగయ్య, చింతకింది మురళి, దూడల వెంకటేశ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నులిపురుగులను నివారిద్దాం



**కామేపల్లి,ఆగస్టు 11 ప్రభాత వార్త :**

కామేపల్లి మండలంలో సోమవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నులిపురుగుల నివారణకు గాను ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, కళాశా ల విద్యార్థులకు పంపిణీ చేశారు. మండలం 1 నుండి 19 సంవత్సరాల పిల్లలు 6073 ఉన్నారని తెలిపారు. తొలి రోజు 5584 పిల్లలకు టాబ్లెట్స్ మింగించడం జరిగిందని అన్నారు. 92 శాతం పంపిణీ ప్రక్రియ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.వి మధుసూదన్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవోజి. రవీందర్, ఎంఈఓ జి. వెంకట్, ఎంపీఓ పి. ప్రభాకర్ రెడ్డి, సిడి పిఓ ఎన్. దయామణి, డాక్టర్ శిరీష, వైద్య సిబ్బంది కె. వెంకటేశ్వర్లు, డి. రాధాకృష్ణ, జి. తిరుమలయ్య, వెంకటరమణ, ఉష, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం సీసా కోసం వెళ్ళి మృత్యువాత

**నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త :**



మద్యం మత్తులో మరింత మందు కోసం వెళ్ళి ఓ దుకాణం రేకులు తొలిగించి మద్యం సీసా తీసుకుంటుండుగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం కోనాయిగూడెంలో వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం గ్రామానికి చెందిన బొడ్డు పిచ్చయ్య (54) అనే వ్యక్తి ఆదివారం రాత్రి అదే గ్రామం లోని ఓ దుకాణంలో ఇనుప రేకును తొలిగించి మద్యం తీసుకుంటుండుగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురైయ్యాడు. దీంతో సదరు వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడు భార్య కరుణ ఫిర్యాదు మేరకు నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో మృతదేహం కు పోస్టుమార్టమ్ ను నిర్వహించారు.

## పేద కుటుంబాలకు అండగా సీఎం సహాయ నిధి: ఎమ్మెల్యే

**అనంతగిరి ఆగష్టు 11 ప్రభాత వార్త :**

పేదల పాలిట వరం సీఎం సహాయ నిధి ద్రోహం పడుతుందని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల్లో మండలానికి చెందిన 39 మంది లబ్ధిదారులకు రూ.12,12,500 ల సీఎం సహాయ నిధ చెక్కులను మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్యం భారంగా మారిన పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట



వేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మందికి ఉ వ యో గ క రం గా ఉందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే వేలాది కుటుంబాలను సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, కొనతం శ్నివాస్ రెడ్డి, బానోత్ బాబు నాయక్, ఈదుల కృష్ణయ్య, రాఘవరెడ్డి, కిరణ్ రెడ్డి పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

### విద్యుత్ షాక్ కు గురై వృద్ధురాలు మృతి

**మధిర ఆగస్టు 11 ప్రభాతవార్త**



మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన పగిడిపల్లి నీలమ్మ(60) సోమవారం విద్యుత్ శాఖ గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. అంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:**

పలువురు లబ్ధిదారులకు మంజూరి కాబడిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులనుఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సోమవారం స్థానికప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యేపాల్గొని మండల వ్యాప్తంగా ఎంపికైన 38 మంది లబ్ధిదారులకు మొత్తంరూ.13.15లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూఅండగా ఉంటుందన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం అందించే సహాయం చేరేలాఎల్లప్పుడు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నియోజకర్గ యూత్ అధ్యక్షునిగా యామల చందు

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ అశ్వారావుపేట నియోజకర్గ యూత్ అధ్యక్షునిగా యామల చందుఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. మండల కేంద్రం అశ్వారావుపేటలో సోమవారంటిడిపి మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నారాలోకేష్ ఆదేశాల మేరకు పార్టీలోకి యువరక్తంని ఆహ్వానించారు. ఈ క్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ అధ్యక్షునిగా యామల చందును ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామిదొర, మండలఅధ్యక్షులు నార్లపాటి శ్రీనువాసరావు, ఉదయ్, సురేష్ పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి

**తల్లాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో గత కొంతకాలంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని మండల కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో అధికారులకు గ్రామ బిఆర్ఎస్ మండలనాయకులు వనిగండ్ల అశోక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొద్దిరోజులుగా గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా జరగడం లేదని, వీధుల వెంట గ్రామ ప్రజల ఇండ్ల వద్ద చెత్తను సేకరించే ట్రాక్టర్ తిరగడం లేదని అదేవిధంగా పారిశుధ్యం సమస్య ఉందని దీనివలన గ్రామంలో డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వస్తున్నాయని అధికారులకు వివరించారు. గ్రామంలో పై సమస్యలను సత్వరం పరిష్కరించాలని వినతిపత్రంలో అధికారులను కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన సంబంధిత అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా కృషి చేస్తా

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన దర్బార్లో వివిధ సమస్యల గురించి అర్జీలు పెట్టుకునే దరఖాస్తు దారులకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత యూనిట్ అధికారులకు పంపుతూ అర్హులైన దరఖాస్తుదారులకు వారు కోరిన సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల సమస్యల కొరకు, పోడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు, నూతనంగా ఇసుక సొసైటీలు ఏర్పాటు కొరకు, ఎల్ టి ఆర్ భూ సమస్యలు పరిష్కరించుట కొరకు, వ్యక్తిగత సమస్యలు అలాగే స్వయం ఉపాధి పథకాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి రుణాలు అందించుట కొరకు, వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, సౌర విద్యుత్ ద్వారా కరెంటు బోర్లు ఇప్పించుట కొరకు, గురుకులం కళాశాల పాఠశాలల్లో అడ్మిషన్లు ఇప్పించుట కొరకు, ఒంటరి మహిళ, వితంతు మహిళ పెన్షన్ తో పాటు కళ్యాణ లక్ష్మి ప్రోత్సహకాలు ఇప్పించుట కొరకు, గురుకులం, ఆశ్రమ పాఠశాలల్లో సిఆర్టి ఉద్యోగం ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక భృతి కల్పించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తుల పెట్టుకున్నారని, కొన్ని సమస్యలను ఫోన్ ద్వారా సంబంధిత మండల అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగిందని, మిగతా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి విడతల వారీగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందించడానికి కృషి చేసే విధంగా యూనిట్ అధికారులకు ఆదేశించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏడిఎంహెచ్వో సైదులు, ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ భాస్కర్, ఏపీవో పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, పివిటిజి అధికారి రాజారావు, డిఎస్ఓ ప్రభాకర్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, ఇతర విభాగాల సిబ్బంది నాగేందర్, ప్రమీల బాయ్, నాగేశ్వరరావు, మోహన్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.




# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిం దెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధానార్చకుడు కోటి రామస్వరూప్ ఆచార్యులు ... శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహావాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

**-ప్రతి ఇంటిపైన జాతీయ జెండాఎగురవేయాలి**

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**



సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సోమవారం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ..బీజేపీ అధిష్టానం ఆదేశాల మేరకు ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం వరకు హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి పైన జాతీయ జండా ఎగరవేసే కార్యక్రమం చేపట్టాలని, దేశం కోసం పోరాడిన సైనికులు స్వతంత్ర సమరయోధుల కుటుంబాలను కలిసి వారికి సన్మానం చేసే కార్యక్రమం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట నాయకులు ఏనుగు వెంకట రెడ్డి, రాష్ట కౌన్సిల్ మేంబర్ గుగులోత్ బాలు నాయక్, జిల్లా నాయకులు చుక్కపల్లి బాలాజీ, కేసాగని శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు వెలిశెట్టి రామారావు, మేకల రామారావు, కేసుపాక శ్రీనివాస్, బుద్ధ ధర్మరాజు, కోడెబోయిన రవి పటేల్, రావులపల్లి సాయి, చల్లకోటి సురేష్, నున్న సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# తాలిపేరు ప్రధాన కాలువను వెంటనే బాగు చేయించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల ంలోని రామారావు పేట, మారేడు బాక, నరసాపురం, తూరుబాక ప్రాంతాలకు తాలిపేరు నీరు అందకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని వెంటనే తాలి పేరు ప్రధాన కాలువను రిపేరు చేపించాలని తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు యలమంచి వంశీకృష్ణ, బొల్లోజు వేణు మాట్లాడుతూ ... వర్షాభావ పరిస్థితుల వల్ల రైతాంగం ఇంకా పూర్తిగా నాట్లు వేయలేదని, కొన్నిచోట్ల నాటు వేసిన నీరు లేక ఎండిపోతున్నాయని, నీటి కోసం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కాలవలు బాగు చేయించమంటే నిధులు లేవని అంటున్నారని వీరు తెలిపారు. ఇవే పరిస్థితులు కొనసాగితే నాటు వేసిన చేలు కూడా ఎండిపోయే పరిస్థితి ఉంటుందని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి ప్రధాన కాలువతో పాటు డిస్ట్రిబ్యూటరీ కాలవలు కూడా రిపేరు చేయించాలని కోరారు. ప్రతి సంవత్సరం ఎండాకాలం రిపేరు చేయించకపోవడం వల్ల రైతాంగానికి అవసరమైనప్పుడు నీరు అందలించలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మర్మం చంద్రయ్య,బొల్లి సత్యనారాయణ, సింహాద్రి రాజేష్,బర్ల నాగేశ్వరరావు, వర్స వీరస్వామి,వర్స చిన్నయ్య, దేగల రవి, సిద్ధి ఏసుబాబ, సాగర్, మోతుకూరి పున్నారావు, జెట్టి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన నులి పురుగుల పంపిణీ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల, దుమ్ముగూడెం, నర్సాపురం పీహెచ్‌సీల ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం సోమవారం విజయవంతం అయినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారులు డా. రేణుకారెడ్డి, డా. రుక్మాకర్‌రెడ్డి, డా. సుభాష్‌లు తెలిపారు. మండల పరిధిలోని ఏజీహెచ్‌ఎస్ కే. రేగుబల్లి, ఏకలవ్య ఆశ్రమ పాఠశాలలో డా. రుక్మాకర్‌రెడ్డి నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు మాత్రల పంపిణీ చేశారు. సంవత్సరం నుంచి 19 సంవత్సరాలు వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా టాబ్లెట్స్ వేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు పీహెచ్‌సీల వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అప్రంటీస్ కోసం సర్వేయర్‌లు నియామకం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని లైసెన్స్డ సర్వేయర్స్ అప్రంటీస్ కోసం నియమించారు. దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ అప్రంటీస్ కోసం 22 మంది లైసెన్స్డ్ సర్వేయర్‌లను నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాలను సర్వేయర్‌లకు అందించారు. అప్రంటీస్ సమయంలో 40 రోజుల పాటు మండలంలో సర్వేర్‌లు పనిచేస్తారని, ఈ సందర్భంగా తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్‌లు కల్లూరి వెంకటేశ్వరరావు, నరసింహారావు, సీనియర్ అసిస్టెంట్ మల్లయ్య, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వరరెడ్డి కుటుంబ సమే తంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ప్రముఖ వ్యాపారావేత్తలు స్నేహ చికెన్ రామిరెడ్డి, సురేందర్ రెడ్డి, నరసింహ రెడ్డి, నారాయణ మూర్తి, దేవేందర్ రెడ్డి, రాధా చరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులందరికి అల్బెండజోల్ మాత్రలను అందించాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని పాఠశాలల్లోని చిన్నారులకు మరియు 01 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం భద్రాచలం పట్టణంలోని నన్నపనేని జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున ఏర్పాటు చేసిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని,విద్యార్థులకు మాత్రలు వేసుకునేలా వైద్యశాఖ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమాంద్యత, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసి ప్రతి ఒక్కరిని విడిచిపెట్టకుండా మాత్రలను అందివ్వాలి అన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలకు తప్పనిసరిగా మాత్రలు అందించాలన్నారు.వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు వారి పరిధిలోని గ్రామాలలోనీ ప్రజలకు మరియు పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు కడుపులో నులిపురుగులు పెరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని, 11వ తేదీన మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీన మాప్ ఆఫ్ డే నిర్వహించి మాత్రలు అందించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులకు కూడా మాత్రలు అందేలా చూడాలని అన్నారు. అనంతరం చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి ఎప్పుడు పరిశుభ్రతను పాటించాలని చిన్నారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు వైద్య శాఖ అధికారి డాక్టర్ సైదులు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య,వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలి...

- అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- మెయిన్స్‌కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము
- ఇంటర్వ్యూ కి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం
- చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- పాల్గొన్న మంత్రులు, సింగరేణి సీఎండీ బలరాం



**కొత్తగూడెం/ఇల్లెందు, ఆగస్టు 11 - ప్రభాతవార్త:**

సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన ప్రజాభవన్‌లో సింగరేణి ఆధ్వర్యంలో మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మానవ వనరులు అతి ముఖ్యమైనవి అవి బలమైన పెట్టుబడులని, ఆ మానవ వనరులను సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతారని సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి సివిల్స్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో కొంత సాయం చేస్తే వారు లక్ష్యం సాధించేందుకు ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సివిల్స్ సాధించేందుకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అభ్యర్థులకు మనో ధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం ఈ కార్యక్రమం చేపట్టిందని డిప్యూటీ సీఎం తెలిపారు. మెయిన్స్‌కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము. ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం అని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా పదిమంది సివిల్ సర్వీసెస్‌కి ఎంపికయ్యారని వివరించారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం, ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశముంటుంది. వేలాది మంది రాష్ట్రంలో పనిచేసినా ఎస్.ఆర్ శంకరన్, పార్థసారథి, మాధవరావు వంటి కొద్ది మంది పేర్లు మాత్రమే జనం గుండెల్లో నిలిచిపోయారు అని అన్నారు. నిబద్ధతతో సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ప్రభుత్వాలు ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తే ప్రభుత్వ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా ఫలితం ఉండదు అన్నారు. ఎస్.ఆర్ శంకరన్ సాంఘిక సంక్షేమ శాఖలో సెక్రటరీగా ఉన్నప్పుడు చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి ఉపయోగపడ్డాయి అన్నారు. 45 వేలకు పైబడి ఉన్న సింగరేణి కార్మికులు సింగరేణి సంస్థను బతికిస్తూ పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మీ ప్రయత్నంలో, విజయం సాధించే క్రమంలో సింగరేణి కార్మికుల ఆశీస్సులు మీకు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు.

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని వీటిలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ వంటివి ఉన్నాయని, రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్స్ కు ఎంపికైతే రాష్ట్రానికి ఎంతో మేలు కలుగుతుంది అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకం గొప్ప ఆశయంతో జరుపుతున్నామని, ఈ పథకం సహాయంతో సివిల్స్ లో విజయం సాధించి, పరిపాలన విభాగంలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ పేద ఇంటి పిల్లలు కూడా సివిల్స్‌లో విజయం సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మార్గనిర్దేశంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఆర్థిక ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష్యసాధన పైనే పూర్తి దృష్టి సారించడం కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఎక్కువ మంది ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించి, లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందుకోవటం ఆనందంగా ఉందన్నారు.

**- 30 మంది సివిల్స్ విజేతలకు మెమెంటోల బహూకరణ**

కాగా 2024లో తెలంగాణ ప్రాంతం నుండి సివిల్స్ విజేతలైన 30 మందికి ఈ సందర్భంగా మెమెంటోలను బహూకరించారు. వీరిలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద లబ్ధి పొందిన అభ్యర్థుల్లో వరంగల్ కు చెందిన ఎట్టబోయిన సాయి శివాని సివిల్స్ లో 11వ ర్యాంక్ సాధించడంపై ముఖ్య అతిథులు తమ అభినందనలు కురిపించారు. అలాగే ఫారెస్ట్ సర్వీసెస్ కి ఎంపికైన నలుగురికి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన ఇద్దరికి కూడా ఈ సందర్భంగా జ్ఞాపికలను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన మాక్ ఇంటర్వ్యూల ద్వారా లబ్ధి పొందిన కర్ణాటక నుంచి ఒక్కరు, మహారాష్ట్ర నుంచి ఒకరికి జ్ఞాపికలను అందజేశారు.

**- సమాజ సేవా కార్యక్రమాలలో సింగరేణి భేష్: ఎమ్మెల్యేల ప్రశంస**

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకంతో పాటు సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో అనేక సామాజిక బాధ్యత కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుందని. విద్య, ఉపాధి అవకాశాల పెంపుదలకు కంపెనీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్ తదితరులు ప్రశంసించారు. కార్యక్రమంలో ఇంకా సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, జీఎం (కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, అధికార సంఘం నాయకులు లక్ష్మీపతిగౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...



**కొత్తగూడెం, ఆగస్టు 11 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరగనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రగతి మైదానంలో ప్రధాన వేదిక, సీటింగ్, అతిథుల వసతులు సక్రమంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. వేడుక ప్రాంగణంలో 108 అంబులెన్స్, వైద్య బృందాలను సిద్ధంగా ఉంచి, అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖకు ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని, అలాగే వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, అటవీ, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల పనితీరును ప్రతిబింబించే స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం అధికార అతిథులకు ఆహ్వానాలు పంపించడంతో పాటు, జాతీయ పతాకం గౌరవానికి భంగం కలగకుండా అన్ని ఏర్పాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ద్వారా దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు నిర్వహించి జాతీయ భావన పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల పేర్లను నిర్ణీత గడువు లోపు సమర్పించాలన్నారు.అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవంతంగా సాగేందుకు కృషి చేయాలని, జిల్లా ప్రజల్లో జాతీయ భావన పెంపొందేలా వేడుకలు నిర్వహించాలన్నది కలెక్టర్ ఆదేశించారు. ఈ సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి...

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**కొత్తగూడెం, ఆగస్టు 11 - ప్రభాతవార్త:**




స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ తోపాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలోనే కాకుండా అంతకు ముందుగా కూడా ఓటర్ల జాబితా సవరణలు, క్లైములు, అభ్యంతరాల పరిష్కారం మరియు అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పు వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు తీసుకుని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఆ మేరకు ప్రతినెలా గుర్తింపు పొందిన వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకుని ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు చురుగ్గా ఉండి వారి దృష్టికి వచ్చిన ఎన్నికల అంశాన్ని ఏమైనా ఉంటే వాటిని సమావేశంలో తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని అన్నారు. ప్రతి బిఎల్‌ఓకు ఒక బూత్ స్థాయి ఏజెంట్ను తప్పనిసరిగా నియమించాలని, రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. సమయంలో హడావుడి చేయకుండా ముందుగానే పోలింగ్ కేంద్రాలు లో మౌలిక సదుపాయాలు కల్పన, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి వాటిపై లిఖితపూర్వకంగా తెలియజేయాలని తద్వారా వాటిని పరిష్కరిస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు పొందవచ్చని, ఇందుకోసం ఇందుకోసం వారు ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆ దిశగా రాజకీయ పార్టీలు అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్లు, ముజాహిద్, రంగ ప్రసాద్ ,భారతీయ జనతా పార్టీ జనతా పార్టీ నోముల రమేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ అగర్వాల్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అన్నవరపు సత్యనారాయణ, కమ్యూనిస్టు పార్టీ ఇండియా శ్రీనివాస్, ఆమ్ ఆఫ్ ది పార్టీ రాంబాబు, భారతీయ రాష్ట్ర సమితి పార్టీ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# 13న డిగ్రీ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 11, ప్రభాతవార్త:**

ఖమ్మంలోని ఎస్సార్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఉమ్మడి జిల్లా స్థాయి లో,డిగ్రీ కళాశాలల, విద్యార్థులకు,వ్యాస రచన పోటీని ఈనెల 13న నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. మొహమ్మద్ జాకీరుల్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు . కళాశాల చరిత్ర విభాగం మరియు ఐక్యుఏసి సంయుక్త ఆధ్వర్యంలో," భారతదేశ "స్వాతంత్రోద్యమం ప్రపంచానికి ఆదర్శం "అనే అంశంపై బుధవారం ఉదయం 11 గంటలకు ఈ వ్యాసరచన పోటీ జరుగుతుందని తెలిపారు.తెలుగు, ఇంగ్లీష్ హిందీ భాషల్లో రాయొచ్చునని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 79819 52341, 7731944849 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థులకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యం...

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

పాల్వంచ టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త: విద్యార్థుల విద్యా ప్రగతికి శారీరక, మానసిక ఆరోగ్యం కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం పాల్వంచ బొల్లొరిగూడెం మైనారిటీ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమమునకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటేనే చదువులో పూర్తి స్థాయి దృష్టి పెట్టగలరని, అందుకే నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రాధాన్యత వహిస్తోందని తెలిపారు. నులిపురుగులు శరీరంలో ఉండటం వలన పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి తగ్గడం, అలసట, కడుపు నొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని, ఇవి వారి శారీరక



ఎదుగుదల, చదువులో ఏకాగ్రత, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు. ఈ సమస్యలను నివారించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంను ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు నులిపురుగులను పూర్తిగా నిర్మూలించడంలో, రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3,36,136 మంది పిల్లలు మరియు యువతకు ఈ మాత్రలు అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య ఆరోగ్య శాఖతో పాటు అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల, వసతి గృహం, అంగన్వాడీ కేంద్రం, కళాశాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ..



నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకపోవడంతో పాటు, ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని ప్రజలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు ఇవ్వాలని, 1-2 సంవత్సరాల వయసు పిల్లలకు సగం మాత్ర, 2-19 సంవత్సరాల వారికి పూర్తి మాత్ర నమిలి మింగేలా చేయాలని సూచించారు. ఆగస్టు 18 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 19 ఏళ్ల లోపు ప్రతి ఒక్కరికి మాత్రలు అందించడానికి సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. నులిపురుగులు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రధాన కారణమని, వాటి నివారణ ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా, చదువులో ప్రతిభ కనబరుస్తారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయలక్ష్మీ, సిపిఐ సంజీవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధక సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలి

పాల్వంచ టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:



స్థానిక చంద్రా రాజేశ్వరరావు భవన్‌లో నిర్వహించిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు షాహిద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ... రేపు ఆగస్టు 12వ తేదీన 89 వసంతాలు పూర్తి చేసుకుని 90 వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలంలో ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించాలని కోరారు. ఆగస్టు 12 1936 నా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో నగరంలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో పోతీల్లోనే పిడికిలి బిగించి చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదిస్తూ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న మొట్టమొదటి ఈ దేశ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు షాహిద్, గుండాల సుజన, గుగులోత్ వంశీ, వినయ, పవన్ సాయి, నాగేంద్ర బాబు, బత్తుల సాయి, రాజ్ కమల్, శ్రీకాంత్, మహేష్, రవి, వెంకటేష్, సునీల్, యోగి, ఆదిత్య. తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుదలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

-పిల్లల ఆరోగ్యసంరక్షణపై తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి
-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 11(ప్రభాతవార్త): పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఎదుగుదల సమస్యలు తలెత్తకుండా ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలకు వేయించాలని. అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందంసోమవారం నిర్వహించారు. నులిపురుగుల దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. కొంతమంది విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్



స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత ఎదుగుదల వంటి సమస్యలు తలెత్తుతాయని. ఆల్బెండజోల్ మాత్రలతో రోగ నిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యంతో చదువుల్లో ఏకాగ్రత పెరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు. చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తును అందించడానికి అందరం కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. వైద్యురాలు ప్రియాంక మాట్లాడుతూ...మండల పరిధిలోని పాఠశాలల్లో అంగన్వాడి కేంద్రాల్లో ఆశ్రమ పాఠశాలల్లో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని. వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం వలన నులిపురుగులు కడుపులోకి చేరి పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, అలసట, తక్కువ బరువు, విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు వస్తాయని. సమస్యలను నివారించడానికి ఆల్బెండజోల్ మాత్రను పిల్లలకు వేయాలని. ఆల్బెండజోల్ మాత్రలు నులి పురుగులను సమర్థవంతంగా నివారించి. పిల్లలకు ఆరోగ్యాన్ని అందిస్తుందన్నారు. ఐదు వేలు మూడు వందలు డెబ్బై ఆరు మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు సోమవారం రోజు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్సా వెంకటేశ్వరరావు, దుబ్బాకుల రాము, ఎస్కే గఫర్, బోడ పద్మ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల నుంచి విరాళాల సేకరణ

ములకలపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త :




అమెరికా దురహంకారానికి, ఆర్థిక దిగ్భందనానికి బలవుతున్న క్యూబా దేశాన్ని అన్నివిధాలా పౌరసమాజం ఆదుకోవాలని ములకలపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కార్మికుల నుంచి విరాళాల సేకరణ చేపట్టారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ క్యూబా దేశం తమ సొంత వనరులతో నిలదొక్కుకుంటూ ప్రజాపాలన అందిస్తుందని, అమెరికాకు కూతవేటు దూరంలో ఉన్న క్యూబాను తమ చెప్పుచేతల్లో లేదని అమెరికా భావించి ఆర్థిక, వ్యాపార, వైద్య, విద్య అన్నిరకాల సహకారాలు నిరాకరిస్తూ దిగ్భంధనానికి పాల్పడుతుందన్నారు. క్యూబా పౌరసమాజాన్ని ఆదుకోవడానికి సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆటో, హమాలీ, భవన నిర్మాణ, బ్యాంకు ఉద్యోగుల నుంచి ఒకరోజు విరాళాలను సేకరించి పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు, నాయకులు జక్కుల శ్రీను, గంటా శ్రీను, రుక్మధరావు తదితరులు పాల్గొన్నారు.

## అడిగిన ప్రతి రైతుకు యూరియా అందించాలి

-తెలంగాణ రైతు సంఘం చంద్రుగొండ మండల అధ్యక్షుడు వేణు.

చంద్రుగొండ ప్రభాతవార్త: అడిగిన ప్రతి రైతుకు యూరియా అందించాలని సోమవారం మండల అగ్రికల్చరల్ అధికారికి వినతి పత్రం అందజేసినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు నాటే సమయంలో వర్షాలు సరైన సమయంలో రాక వచ్చే దసరాకు పత్తి సేకరణ ప్రారంభించే అవకాశం ఉంది. పత్తి ఫైరు ఎదుగుదల లేదు. ఒకపక్క మార్కెట్ లేదు ఎరువుల ధరలు ఆకాశానంటే స్థితిలో ఉన్నాయి. మరోపక్క రైతులకు యూరియా అందివ్వకుండా కొర్రీలు పెడుతున్నారు. తక్షణమే ప్రభుత్వం వ్యవసాయ అధికారులు స్పందించి అడిగిన ప్రతి రైతుకు యూరియా అందించాలని లేని పక్షంలో దశలవారీగా రైతుల తో కార్యాలయం ముందు నిరసన తెలుపుతామని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో రైతు కాకా హనుమంతరావు, కాకా వీరస్వామి, మహిళా రైతుల పాల్గొన్నారు...



## నులిపురుగుల నివారణ చర్యలపై అవగాహన

ములకలపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త :




మండల పరిధిలోని మంగపేట పీహెచ్సీలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పీహెచ్సీ పరిధిలోని గ్రామాల పాఠశాలల్లో 1 నుంచి 19 ఏళ్ల వయస్సున్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగిందని వైద్యులు + సాయికల్యాణ్ తెలిపారు. 90 అంగన్వాడీ కేంద్రాల్లో 1910 మంది, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల, కళాశాలలకు చెందిన 4952 మంది విద్యార్థులతో పాటు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లని పిల్లలందరికీ వీటిని మింగించడం జరిగిందని, మొత్తం 7290 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేసినట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నులిపురుగుల వల్ల శరీరంలో కలిగే నష్టాలు, అవి వ్యాపిచెందే విధానం, నివారణ మార్గాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం అక్కడి పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన రుద్రాభిషేక పూజ కార్యక్రమం

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 11(ప్రభాతవార్త):



శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక కార్యక్రమాలు సోమవారం రోజు వైభవంగా జరిగింది. స్వామిని పోలీస్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెంట్లం గ్రామస్తులు బన్నే వెంకటేశ్వరరావు, నాగశిరోమణి దంపతులు. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. సుధూర ప్రాంత భక్తులు, గ్రామస్తులు మహాప్రసాదాన్ని స్వీకరించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, మేనేజర్ పివి రమణ, ఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ కానిస్టేబుళ్లు, ఆలయ సిబ్బంది సంపత్, భక్తులు ఉన్నారు.



# రాజకీయ దురుద్దేశంతోనే బసకచర్లకు కాంగ్రెస్ బీఆర్ఎస్ అడ్డు

- తెదేపా, ప్రజల మద్దతుతో గెలిచి హామీలు విస్మరించిన ప్రజా ప్రతినిధులు
- స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతాం
- ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణలో తెదేపా రాష్ట్ర బాధ్యులు డా.వాసిరెడ్డి రామనాథం



**మధిర ఆగస్టు 11 ప్రభాతవార్త :**
రాజకీయ దురుద్దేశంతోనే బసక చర్ల ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలు అడ్డుకోవాలని చూడడంతో పాటు విమర్శలు చేస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం మధిర పట్టణంలో 17వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అలాగే 12 13 వార్డుల్లో పార్టీ జెండా దిమ్మలను ఆవిష్కరించి రాష్ట్ర బాధ్యులు చేకూరు శేఖర్ బాబు పార్టీ జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించి బిసిలకు రాజ్యాధికారాన్ని ప్రసాదించి, మహిళలకు ఆస్తి హక్కును కల్పించిన నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని అన్నారు. ఆయన విగ్రహాలు వాడవాడలా నెలకొల్పాలని పిలుపునిచ్చారు. "ప్రజలే దేవుళ్లుప్రజాస్వామ్యమే దేవాలయం" అనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మే యన్.టి.ఆర్., అధికారంలో వున్నా, ప్రతిపక్షంలో వున్నా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, పేద ప్రజల సంక్షేమానికి చివరివరకూ కృషిచేసిన మహనీయుడ ని ఆయన కొనియాడారు. సముద్రంలో వృధాగా కలిసిపోయే నీటిని, తెలంగాణకు ఎటువంటి నష్టం లేకుండా, రాయలసీమ కరువు ప్రాంతం సాగుకు ఉపయోగపడే ఉద్దేశంతో నిర్మాణం తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టు ను రాజకీయ దురుద్దేశంతో బిఆర్ఎస్., కాంగ్రెస్ పార్టీలు అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణలో బలం పుంజుకుంటున్న టిడిపి ని దెబ్బతీయడానికే, బనకచర్ల ప్రాజెక్టు పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. గడచిన ఎన్నికల్లో తెలుగుదేశం సహకారంతో గెలిచి, పదవులు పొందినవారు, ప్రజలకు యిచ్చిన హామీలను నెరవేర్చకపోవటం దురదృష్టకరమని తీవ్రంగా విమర్శించారు. కొంతమంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలుగా పనిచేసినవారు తెలుగుదేశం పార్టీ పై, మా నాయకుడు చంద్రబాబు పై అవాకులు చెవాకులు పేలిన నాయకుడు ఫాంహౌస్ జీవితం గడుపుతున్నారని, దీనిని గుర్తించి ఇతర పార్టీ నాయకులు టిడిపి తో ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలని, లేకపోతే ఆ పార్టీలకు నాయకులకు కాలమే సమాధానం చెబుతుందని హితవుపలికారు. ఉమ్మడి జిల్లాలో తెలుగుదేశం పార్టీ పునర్ వైభవం దిశగా అడుగులేస్తున్నదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో టిడిపి పోటీ చేస్తుందన్నారు. ప్రత్యేకించి మధిర నియోజకవర్గంలో కార్యకర్తలు పట్టుదలగా ముందుకు సాగుతున్నారని, ముఖ్యంగా యువత అన్నిచోట్ల టిడిపి పట్ల ఉత్సాహంగా పనిచేస్తున్నారని, యిది మంచి పరిణామమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు మాజీ కౌన్సిలర్లు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, ములకలపల్లి వినయ్ రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, రాష్ట్ర ఐటిడిపి నాయకుడు వేమూరి సునీల్, రాష్ట్ర తెలుగుయువత బాధ్యులు యలమంచిలి శివ, బోనకల్, ఎర్రుపాలెం, మధిర రూరల్ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, దోమందుల సామేలు, మార్నీడి పుల్లారావు, పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, నాయకులు వంగాల రామకోటి, కోనేరు రాణి, వంకాలపాటి వెంకట నాగేశ్వరరావు, వీరమాచినేని నాగసులోచన, రావి కోటేశ్వరరావు, ధీరావత్ నాగేశ్వరరావు గద్దల ప్రకాశరావు, మేడా వెంకటేశ్వరరావు, అనుమోలు సతీష్, పాశం రామనాథం, మైనేడి జగన్మోహన్ రావు, యడవల్లి నాగభూషణం, వాసిరెడ్డి ఉపేంద్ర, మైనేని రవి, జమ్ముల కోటేశ్వరరావు, వేముల వెంకటేశ్వర్లు, అంగడాల గోపి, పార్వతి, మన్నేపల్లి రత్నకుమారి, గద్దం మల్లికార్జునరావు, దేవభక్తుని వెంకట్, చిన్నం స్వామి,వాసిరెడ్డి ఈశ్వర్ పాల్గొన్నారు.




# తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వైరా కట్టలేరు నదుల్లో, చెరువుల్లో చేపల వేటకు వెళ్ళరాదు
- ప్రజలను కోరిన మధిర రూరల్ సీఐ డి.మధు



**మధిర ఆగస్టు 11 ప్రభాతవార్త :**
రానున్న 48 గంటల్లో ఆ తర్వాత కూడా తెలంగాణ రాష్ట్రంలో, సరిహద్దు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అల్పపీడన ద్రోని ఏర్పడడం ద్వారా మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తుఫాను హెచ్చరికల కేంద్రం ఇచ్చిన ఆదేశాల మేరకు మధిర ఎరుపాలెం బోనకల్ మండలాల పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర రూరల్ సీఐ డీ. మధు కోరారు. కృష్ణ నదీ పరివాహక ప్రాంతంలో ఎగువ ప్రాంతంలో కురిసే వర్షాలతో వచ్చే వరద నీటి ద్వారా కట్టలేరు మధిర వైరా రివర్లు వీటితోపాటు చెరువులకు వరద నీరు వచ్చే ప్రభావం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అలాగే చేపల వేటకు, పశువులను ఏరులలోకి చెరువులలోకి తీసుకువెళ్లే వారు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఇటువంటి పనులకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అలాగే వాతావరణ పరిస్థితులు భిన్నంగా మారుతున్న క్రమంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయాలని, రాత్రి వేళల్లో వర్ష ప్రభావం తో వచ్చే వరద ఉధృతిని అంచనా వేసుకొని అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. విద్యుత్ స్తంభాలకు విద్యుత్ ఉపకరణాల వాడకానికి దూరంగా ఉండాలని, వరద నీటి ప్రవాహాల నేపథ్యంలో ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్న సందర్భంలో ఆయా మండలాల మండల అధికార యంత్రంగానికి అదే విధంగా పోలీస్ శాఖ కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రూరల్ సర్కిల్ పరిధిలోని మధిరరూరల్ బోనకల్ ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్వోలు సిబ్బంది విధి నిర్వహణ కార్యక్రమాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.

# కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ



**బోనకల్లు, ప్రభాతవార్త :**
బోనకల్లు మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లో సోమవారం మండల అధికారులు నులి పురుగుల నివారణకు ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ.. గవర్నమెంట్, ప్రైవేట్ స్కూళ్లు, అంగన్వాడీ సెంటర్, జూనియర్ కాలేజీ నందు ఆల్బండజోల్ మాత్రలు వేయటం జరిగిందన్నారు. 6,208 మంది పిల్లలకు గాను 5,866 మందికి ఈ మాత్రలను వేసినట్లు చెప్పారు. మిగిలిన వారికి ఈ నెల 18న ఈ టాబ్లెట్లు వేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమాదేవి, ఎంఈఓ దామాల పుల్లయ్య, ఎస్ఓ సక్కుబాయి, హెల్త్ సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 11 :**



నులిపురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి తెలిపారు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భముగా చింతకాని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదువుకుంటున్న విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 ఎం జి టాబ్లెట్లను మ్రింగించారు, చింతకాని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో , అంగన్వాడి ,ప్రైవేట్ గవర్నమెంట్ స్కూళ్లలో 1 నుంచి 19 సంవత్సరాలు వయస్సు గల పిల్లలందరికి నులిపురుగుల నిర్మూలన మాత్రలు మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ గారి ఆధ్వర్యంలో. నలుగురు సూపర్వైజర్ల పర్యవేక్షణలో నిర్వహించరు ఎవరైనాఏదైనా కారణం చేత మాత్రలు వేసుకోకుండా ఉన్నవారికి ఈనెల 18 తారీకు వేయటం జరుగుతుందన్నారు మొత్తం 6790 ఉండగా వారిలో 6588 మంది విద్యార్థులకు జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుంచు శ్రీనివాసరావు మండల విద్యాశాఖ అధికారి రామా రావు మండల వైద్యాధికారి ఎండి అల్తాఫ్ హెడ్మాస్టర్ శర్మ సూపర్వైజర్లు నాగేశ్వరరావు రేచల్ రాణి ,కృష్ణారావు, వీరేందర్ హేమలత, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు కమల తదితరలు పాల్గొన్నారు...

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

- చిన్నమండవ, తిమ్మినేని పాలెం, బొప్పరం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...
- మున్నేరులో పశువుల మేతకు చేపల వేటకు వెళ్ళరాదు...
- పజలకు విజ్ఞప్తి చేసిన ఎస్ఐ నాగులమీరా




**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 11:**
వచ్చే రెండు రోజుల్లో రాష్ట్రంలో, అల్పపీడన ద్రోని ఏర్పడడం ద్వారా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తుఫాను హెచ్చరికల కేంద్రం ఇచ్చిన ఆదేశాల మేరకు మండల పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతకాని ఎస్ఐ షేక్ నాగుల్ మీరా కోరారు. మున్నేరు ఎగువ ప్రాంతంలో కురిసే వర్షాలతో వచ్చే వరద నీటి ద్వారా చెరువులకు వరద నీరు వచ్చే ప్రభావం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు... చిన్న మండవ తిమ్మినేనిపాలెం బొప్పారం గ్రామాలకు చెందిన ప్రజలు చేపల వేటకు, పశువులను మేత కోసం ఏరులలోకి తీసుకువెళ్లే వారు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఇటువంటి పనులకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అలాగే వాతావరణ పరిస్థితులు భిన్నంగా మారుతున్న క్రమంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లో ప్రయాణాలు చేయొద్దని , రాత్రి వేళల్లో వర్ష ప్రభావం తో వచ్చే వరద ఉధృతిని అంచనా వేసుకొని అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. విద్యుత్ స్తంభాలకు విద్యుత్ ఉపకరణాల వాడకానికి దూరంగా ఉండాలని, వరద నీటి ప్రవాహాల నేపథ్యంలో ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్న సందర్భంలో మండల అధికార యంత్రంగానికి అదే విధంగా పోలీస్ శాఖ కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ప్రత్యేకంగా లోతట్టు ప్రాంతాములో ఉన్న బొప్పారం గ్రామనికి చెందిన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.

# కృష్ణారావు కుటుంబానికి ఆర్థిక సహాయం

**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 11 :**
ఇటీవలే మృతి చెందిన వందనం గ్రామానికి చెందిన ..ఐఈ ఆర్టీ స్పెషల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు చెందిన కవికొండల కృష్ణారావు కుటుంబానికి మండల విద్యాశాఖ , ఉపాధ్యాయ సంఘాలు ఆధ్వర్యంలో 54,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు , వీరితోపాటు మండల సిఆర్పిలు 4000/ రూపాయలు మొత్తం 58000/ రూపాయలు వారి కుటుంబానికి సోమవారం అందజేశారు ఈ సందర్భంగా కృష్ణారావు మంచితనం వారి సామాజిక స్పృహ, వారు చేసిన సేవలను చింతకాని మండల విద్యాశాఖ అధికారి శ్రీ సలాది రామారావు గుర్తు చేశారు ఒక మంచి ఉద్యోగి అకాల మరణం , వారి కంటుంబ ఆర్థిక అవసరాల దృష్ట్యా చేతనైన చిరు సహాయం అందించ నైనదనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదారపు నాగేశ్వరరావు, రాంబాబు, చెన్నకేశవరెడ్డి విజయభాస్కర్, శివకుమార్, జమలయ్య, దర్శి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన సీఎం

**- ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు..**

**- 240 మంది విద్యార్థినులకు సైకిల్స్ పంపిణీ...**

**- ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 30 లక్షల రూపాయల విలువైన సేవా కార్యక్రమాలు..**



**సత్తుపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు సందేశాన్ని పంపించారు. జన్మదిన వేడుకలు ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి ప్రభుత్వ బాలికల హైస్కూల్లో వందలాదిమంది విద్యార్థినీ విద్యార్థుల మధ్య సోమవారం కనీవిని ఎరగని రీతిలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 30 లక్షల రూపాయల విలువైన సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. మండలంలోని మారుమూల గ్రామాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థినిలకు 240 మంది కి లేడీస్ సైకిల్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవుల చేతులమీదుగా బాలికలకు సైకిళ్లను అందజేయడం జరిగింది. మారుమూల గ్రామాల నుంచి హైస్కూలుకు నడుచుకుంటూ వచ్చే చదువుకునే విద్యార్థులకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే దంపతులు అన్నారు. అలాగే ప్రభుత్వ బాలుర బాలికల జూనియర్ కాలేజీ స్టూడెంట్స్కు డిగ్రీ కాలేజీ స్టూడెంట్స్కు 1000 మందికి కాలేజీ యూనిఫాంసు పుస్తకాలు వాటర్ బాటిల్స్ పెన్నులు తదితర వస్తువులను ఎమ్మెల్యే దంపతులు, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఆశా స్వచ్ఛంద సంస్థ ఎమ్మెల్యే పుట్టినరోజు 30 లక్షల రూపాయల విలువైన సేవా కార్యక్రమాలు చేసిన అనంతరం బస్టాండ్ రింగ్ సెంటర్ నుంచి హైస్కూల్ వరకు విద్యార్థినిలు తో ఎమ్మెల్యే దంపతులు, కల్లూరు సబ్ కలెక్టర్ కాంగ్రెస్ ప్రముఖులు పట్టణంలో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మారముల గ్రామాల లోని వారు కనీసం బస్సు సౌకర్యం కూడా లేని ప్రాంతాల్లో నుండి పదో తరగతి చదవటానికి వస్తున్న విద్యార్థుల కష్టాలను తెలుసుకొని రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేనివిధంగా ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 240 లేడీస్ సైకిల్ ను అందించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆశ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కి ఎమ్మెల్యే దంపతులకు ప్రత్యేకంగా అభినందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నియోజకవర్గ పరిధిలో బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైన 12 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు నగదు చొప్పున 60 వేల రూపాయలు నగదును, మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆశా స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో ప్రోత్సాహంగా ఎమ్మెల్యే దంపతులు కల్లూరు సబ్ కలెక్టరు చేతులమీదుగా నగదు బహుమతులను అందించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు, పాఠశాలలో ఎమ్మెల్యే దంపతులు మొక్కలు నాటారు. వైద్య వృత్తి తో పాటు రాజకీయ రంగంలో ప్రవేశించి ఎమ్మెల్యేగా గెలిచి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో వేలాదిమంది విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరుపుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు, ఈ సందర్భంగా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక అభినందనలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకొని తల్లిదండ్రులు, గురువులు పేరు నిలబెట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద కోరారు. తాను చదువుకునే రోజుల్లో మూడు కిలోమీటర్లు ప్రభుత్వ పాఠశాలకు నడిచెల్లి చదువుకొని తల్లిదండ్రులు చెప్పిన మాట ప్రకారం విని డాక్టర్ నయానని, మీరు కూడా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె విద్యార్థులను కోరారు. తాము ఏ స్థాయిలో ఉన్నమా ఆస్పత్రికి వచ్చిన విద్యార్థులకు ఫ్రీగా చికిత్స చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో బాలికల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పున్నం సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ కమిషనర్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, మానుకోట ప్రసాదు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులుతదితరలు హాజరైన వారిలో ఉన్నారు.





# ప్రతి ఒక్క రైతు సొంతగా వ్యవసాయం చేసుకునే విధంగా బ్యాంకు భరోసా

**- 'మారేళ్లపాడు ప్రాజెక్టు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు**

**- మణుగూరులో నూతన డీసీసీబీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11 :**

ప్రతిఒక్క రైతుకు సొంతంగా వ్యవసాయం చేసుకునే విధంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు భరోసా, ధీమా కల్పించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరులో జిల్లా కేంద్ర సహకారబ్యాంకు నూతన భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతాంగానికి అతిచేరువలో ఉన్న సహకార సంస్థలను కాపాడే బాధ్యత ఉద్యోగులు, పాలకవర్గం, రైతాంగానిదే అన్నారు. గ్రామీణ ప్రాంతంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ బ్యాంకును ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రప్రభుత్వం లక్షల కోట్లు రైతాంగానికి అనేక రూపాలలో సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆర్థిక వెసులుబాటు లేకపోయినా రైతుల అన్ని విషయాలు పరిష్కరిస్తూ ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. భవిష్యత్తులో ఈ బ్యాంకు ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందజేయాలన్నారు. అశ్వాపురం మండలంలో ఇప్పటికే మారేళ్లపాడు రిజర్వాయరుకు శంకుస్థాపన చేసుకున్నామని ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 25, 30వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. పినపాక, కరకగూడెం మండలాల్లోని పులుసుబొంత ప్రాజెక్టు అటవీ అనుమతులు అడ్డుగా ఉన్నాయని, ఈ సమస్యను రాష్ట్రముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సానుకూలతచేసి సాగునీటి ప్రాజెక్టును పూర్తిచేసి వ్యవసాయానికి సాగునీటిని అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, సీఈవో వెంకటాదిత్య, మాజీ జడ్పీచైర్మన్ చందాలింగయ్యదొర, బ్యాంకు అధికారులు నవీన్‌కుమార్, బి.చందర్‌రావు, డీసీవో ఎ.శ్రీనివాస్, బ్రాంచి మేనేజర్ వి.బాలరాజు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, దొబ్బల వెంకటప్పయ్య, పాతూరి వెంకన్న, గాండ్ల సురేష్, గణేష్‌రెడ్డి, ఆవుల సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం...!

**- ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీసులకు సమాచారం అందించండి...**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 11 – ప్రభాతవార్త:**

వరుసగా సెలవులు రావడంతో చాలా మంది దూర ప్రయాణాలు చేస్తారు... ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు... ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ఈ నెల 15,16, 17 తారీఖులలో వరుస సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, జిల్లా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా మన జిల్లా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు పోలీసు వారికి సమాచారం అందిందని తెలిపారు. ఈ దొంగల ముఠా తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పోలీసు శాఖ తరపున రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం అన్నారు. ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి. బ్యాగుల్లో బంగారు నగలు, డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు తమ దగ్గరే పెట్టుకోవాలని సూచించారు. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమని తెలిపారు. ఇండ్లలో, కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మన జిల్లాలోని సింగరేణి, కేటీపీఎస్, నవభారత్, ఐటీసీ బీపీఎల్, ఇతర ప్రభుత్వ మరియు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు తమ ఉద్యోగుల నివాస కాలనీలలో, గేటెడ్ కమ్యూనిటీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై జిల్లా కమాండ్ కొంట్రోల్ నంబరు 8712682128 నకు గానీ, డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ఆగస్టు 14 నుంచి 17 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం**

**- ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు**



***ఖమ్మం, ఆగస్టు 11, ప్రభాతవార్త :***

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాకు సంబంధించి 292 సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు జిల్లా ప్రజావాణిలో పెండింగ్ ఉన్న వాటిని కూడా త్వరితగతిన డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిదులు వివిధ అంశాలపై అందించిన 46 దరఖాస్తులు పరిశీలించి 3 రోజులలో క్లియర్ చేయాలని అన్నారు. ప్రజాప్రతినిధుల దరఖాస్తు పరిష్కారం మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలు తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ తెలిపారు. వార్తా పత్రికలో ప్రచురితమయ్యే 75 ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులు ఫాలో అప్ చేస్తూ రిపోర్ట్ వారం రోజులలో అందించాలని అన్నారు. ఆగస్టు 14 నుంచి 17 వరకు విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచనలను జారీ చేసినందున అధికారులు అప్రమత్తంగా హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఆగస్టు 12 సాయంత్రం లోపు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల జాబితా పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికి సంబంధించి అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వైరా మున్సిపాలిటీ ఎస్సీ కాలనీకు చెందిన డి.రాంబాబు ఇంటి నెంబర్ కోసం దరఖాస్తు చేసుకున్నానని, తమకు ఇంటి నెంబర్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మధిర లేడిస్ హస్టల్ నందు నివాసం ఉంటున్న డి. వెంకటమ్మ తన భర్త కలెక్టర్ కార్యాలయంలో స్వీపర్ గా పని చేసేవారని, 2023 సంవత్సరంలో మరణించారని, తన భర్త రికార్డులు పరిశీలించి స్వీపర్ గా పని చేసినట్లు ధృవీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏఓ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. కొణిజెర్ల మండలం పల్లిపాడు గ్రామంలోని హైస్కూల్ నందు స్వీపర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు తనను ఎటువంటి కారణం లేకుండా ఉద్యోగం నుంచి తొలగించారని తనకు మళ్ళీ స్వీపర్ గా అవకాశం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ మాంగ్య తమ సర్వే నెంబర్ 189/2/1 లో ఉన్న వ్యవసాయ భూమి తన పేరు మీద పట్టా చేయలేదని, తన పేరు మీద పట్టా జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన విజయలక్ష్మి తనకు చిన్న వయస్సులో పోలియో రావడం వలన వంద శాతం శారీరక వైకల్యం ఉందని, తనకు సొంత ఇళ్ళు లేదని, 70 గజాల భూమి ఉందని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు

**- ఉత్తమ ప్రదర్శన ఖరీదైన జైల్లు నాటిక**

**- అమ్మ చెక్కిన బొమ్మ నాటికకు ద్వితీయ బహుమతి**




**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త:**

నెల నెల వెన్నెల ఎనిమిదవ వార్షికోత్సవాల సందర్భంగా ఆగస్టు 7 8 9 10 తేదీలలో ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో అంగరంగ వైభవంగా జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు విజయవంతంగా ముగిశాయి. నాలుగు రోజులపాటు జరిగిన ఈ నాటిక పోటీలలో 9 నాటిక బృందాలు పోటీలలో ప్రదర్శించిన నాటికలు ఆద్యంతం ఖమ్మం ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి ఈ నాలుగు రోజులు పాటు జరిగిన నాటిక పోటీల న్యాయ నిర్ణయితలుగా ప్రముఖ సినీ రంగస్థల నటులు సుబ్బరాయ శర్మ ప్రముఖ సినీ రంగస్థల నటులు మేక రామకృష్ణ ప్రముఖ థియేటర్ స్కాలర్ గోవిందరావు వ్యవహరించారు వారు నాటికి పోటీల ఫలితాలను వెల్లడించారు ఉత్తమ ప్రదర్శనగా చైతన్య కళాభారతి కరీంనగర్ వారి ఖరీదైన జైళ్లు నాటిక ఎంపికైంది. ఉత్తమ ద్వితీయ ప్రదర్శన గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ వారి అమ్మ చెప్పిన బొమ్మ నాటిక ఎంపికైంది తృతీయ ప్రదర్శనగా అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి విడాకులు కావాలి నాటిక ఎంపికైంది. ఉత్తమ నటుడుగా ఖరీదైన జైళ్లు నాటికలోని ముత్యాలు పాత్రధారి రమేష్ మంచాల. ఉత్తమ నటిగా అమ్మ చెక్కిన బొమ్మ అనసూయ పాత్రధారిని జ్యోతి రాజ్ ఎంపికయ్యారు ఉత్తమ రచన ఖరీదైన జైళ్లు రచయిత పరమాత్ముని శివరాం ఉత్తమ దర్శకత్వం ఐ ఏట్ ఇండియా దర్శకులు డాక్టర్ ఎంఎస్ చౌదరి. ఇలా అన్ని విభాగాల ఫలితాలను విడుదల చేశారు గెలుపొందిన నాటిక బృందాలను నిర్వాహకులు మెమొంటోలతో శాలువాలతో పారితోషకాలు అందించి అభినందించారు ఈ నాలుగు రోజులపాటు జరిగిన నాటిక పోటీలకు ఆర్థికంగా హార్దికంగా అనేక రకాలుగా ఈ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నెల నెల వెన్నెల నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్ మోటమర్రి జగన్మోహన్రావు దేవేంద్ర డాక్టర్ నాగబత్తిని రవి డాక్టర్ వేల్పుల విజేత నామ లక్ష్మీనారాయణ వేముల సదానంద్ లు ఒక ప్రకటనలో హృదయపూర్వక కళాభివందనాలు తెలియజేశారు. చాలా పెద్ద భారాన్ని తమ భుజస్కందాల మీద వేసుకొని ఈ పరిషత్ విజయవంతనికి సహకరించిన చీఫ్ ప్యాట్రన్స్ డాక్టర్ నాగబత్తిని రవి, మొగిలి శ్రీనివాసరెడ్డి, కురవెళ్ల ప్రవీణ్, వేల్పుల విజేత, తాళ్లూరి కోటేశ్వరరావు బైరు హరినాథ్ బాబు లకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ నాలుగు రోజుల పాటు ఎటువంటి ఇబ్బంది లేకుండా కళాకారులను కన్నబిడ్డల్లాగా చూసుకొని భోజనం మరియు వసతి సౌకర్యం కల్పించి ఈ నాలుగు రోజుల పాటు భక్త రామదాసు కళాక్షేత్రంలో హాజరైన ప్రేక్షకులకు ప్రతిరోజు స్నాక్స్ మరియు టీ అందించి తమ విషయాల కళా హృదయాన్ని చాటుకున్న పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఈ పనులన్నింటినీ పర్యవేక్షించిన ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఇలా ఎన్నో రకాలుగా కళలను బ్రతికించడం కోసం నెలనెలా వెన్నెల చేస్తున్న ఈ చిరు ప్రయత్నానికి వెన్నుదన్నుగా నిలిచిన అండదండలు అందిస్తున్న ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు తెలియజేశారు ముఖ్యంగా ఈ నాలుగు రోజుల పాటు కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషించిన మీడియా సోషల్ మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అత్యంత కీలకమైన ఘట్టం ఈ నాటకాలను తిలకించడానికి విచ్చేసిన ప్రేక్షకులు కళాకారులు కళాభిమానులు ప్రముఖులు అందరికీ హృదయపూర్వక వెన్నెల అభివందనాలు తెలియజేశారు.

## ఖమ్మం కాళీ మహిమ లఘు చిత్రం

**- నాగసాయి దర్శకత్వంలో షూటింగ్ ప్రారంభం**



**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త:**

ప్రముఖ భక్తిగీతాల గాయకుడు, రచయిత నాగసాయి తొలిసారిగా కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్న "ఖమ్మం కాళీ మహిమ" లఘు చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. కృష్ణ కార్ డ్రైవింగ్ స్కూల్ అధినేత, కాళీమాత దేవాలయ చైర్మన్ పాలకుర్తి కృష్ణ ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ దర్శకులు కొత్తపల్లి శేష గౌరవ దర్శకత్వ సహకారం అందిస్తుండగా యూనిక్ థియేటర్ విద్యార్థులు చిత్రంలో ముఖ్య పాత్రలు పోషిస్తున్నట్లు నాగసాయి తెలిపారు. సోమవారం ఖమ్మంలోని సాయి గణేష్ నగర్ లో షూటింగ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో గాయకుడు కోదాడ నరసింహారావు, డైరక్టర్ మొగిలి నాగేశ్వరరావు, కావేరి రామారావు, నటీనటులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

**- డాక్టర్ బి.కళావతి భాయ్**



**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ బి.కళావతి బాయ్ అన్నారు. యూత్ ఫెస్ట్ 2025 లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 10 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియం నందు ఐదు కిలోమీటర్ల రెడ్ రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.కళావతి బాయ్ హాజరై జండా ఊపి ప్రారంభించారు. పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా వెయ్యి రూపాయలు, రెండో బహుమతిగా 500 రూపాయలు ఇవ్వనైనది. ఈ పరుగు పందెం బాలురు, బాలికల విభాగంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ డాక్టర్ యన్ శ్రీనివాసరావు, డీఎస్ఓ సునీల్ గారు వివిధ కళాశాలలోని ప్రోగ్రామ్ ఆఫీసర్లు, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సిబ్బంది డి సత్య కుమార్, మొహమ్మద్ అలీ, వీరయ్య, రామకృష్ణ నెహ్రూ యువ కేంద్రం నుంచి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో కుమారి మరియు నాగజ్యోతి విజేతలుగా నిలిచారు బాలుర విభాగంలో అనిల్ మరియు గోపి విజేతలుగా నిలిచారు.

## సర్వజ్ఞ విద్యార్థుల జయభేరి

**- క్రికెట్ అండర్14 ట్రోఫీ కైవసం**

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 11, ప్రభాతవార్త:** ఖమ్మం పట్టణం వీడియోస్ కాలనీ లోని ప్రముఖ విద్యాసంస్థ సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు క్రీడలలో కూడా తాము ఏ మాత్రం తీసిపోమని నిరూపిస్తూ, క్రీడా స్ఫూర్తిని చాటిచెప్పి, అండర్14 క్రికెట్ జట్టు అద్భుతమైన ప్రతిభ కనబరిచి, రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ ట్రోఫీ అండర్14లో విజేతలుగా నిలిచారు. ఆగస్టు 5 నుంచి 8 వరకు కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో, తమ అద్భుతమైన ప్రతిభతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకొన్నారు. ఈ విజయం పాఠశాల కీర్తిని మరింత పెంచింది. క్రీడల్లో విద్యార్థులు చూపిన ప్రతిభను, క్రమశిక్షణను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరచిన 6 గురు క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎంపిక చేయటం తమకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ విద్యార్థులకు పతకాలను అందజేసి, వారిని అభినందించారు. వారి క్రమశిక్షణ, ఆటతీరును కొనియాడి, భవిష్యత్తులోనూ ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు వివిధ రంగాలలో కూడా ఎల్లప్పుడూ ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు .



# హెల్మెట్ లేకుండా ప్రయాణించొద్దు.. మీ కుటుంబాన్ని ఆగం చేయొద్దు..

## - అశ్వాపురం ఎస్సై మధుప్రసాద్ హెచ్చరిక



**అశ్వాపురం(ప్రభాతవార్త) :**

ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం అనేది ప్రాణాలతో ఆటలాడటమేనని ఒక్క మీకే కాదు,మీ కుటుంబానికి కూడా ఆపద తెచ్చిపెడుతుందని అశ్వాపురం ఎస్సై మధుప్రసాద్ హెచ్చరించారు.ఆదివారం ఎస్ పి బంజర గ్రామానికి చెందిన సోడే మంగయ్య (32), వ్యవసాయ కూలీ, మణుగూరులో వ్యవసాయ పనులు ముగించుకుని ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా,గోపాలపురం-మిట్టగూడెం గ్రామాల మధ్యలో మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించి ఉంటే ఆయన ప్రాణాలు రక్షించబడేవి కావచ్చని ఎస్సై పేర్కొన్నారు. ఎస్సై మధుప్రసాద్ మాట్లాడుతూ,ప్రమాదం ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందో ఎవరికీ తెలియదు. హెల్మెట్ వాడకం చిన్న ప్రమాదాల్లో తలకు గాయాలు తప్పించి ప్రాణాలను కాపాడుతుంది.మీ ప్రాణం మీ కుటుంబానికి ఎంత విలువైనదో మరిచి పోకూడదన్నారు. హెల్మెట్‌తో పాటు వాహనానికి చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని ఆయన సూచించారు.కుటుంబ పెద్దను కోల్పోతే ఆ వ్యక్తిని తిరిగి తీసుకురావడం సాధ్యం కాదని, కానీ సరైన ఇన్సూరెన్స్ ఉంటే కుటుంబానికి ఆర్థిక సాయం అందుతుందని వివరించారు. ఇన్సూరెన్స్ లేకపోతే ప్రమాదంలో మృతుడి కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం, హెల్మెట్ ధరించడం,వాహన పత్రాలను సక్రమంగా ఉంచుకోవడం ప్రతి రైడర్ బాధ్యతగా భావించాలని ఎస్సై మధుప్రసాద్ పిలుపునిచ్చారు. మన కోసం, మన కుటుంబం కోసం ఈ చిన్న జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఆయన అన్నారు.

# స్నేహితుల ఆపన్న హస్తం

**ఆశ్వాపురం(ప్రభాతవార్త):**



మేమున్నామని, మీకేం కాదని, ఆపద కాలంలో బాల్య మిత్రుడి కుటుంబానికి అండగానిలిచారు బాల్య స్నేహితులు.అశ్వాపురం మండలం మల్లెలమడుగు లో మానవతా విలువలు కనుమరుగవుతున్న నేటి తరంలో తమ చిన్ననాటి పాఠశాల తరగతి విద్యార్థి మల్లెలమడుగు జెడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన 200304 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గొప్ప మనసు చాటుకున్నారు చిన్ననాటి స్నేహితుడు చేన్నంశెట్టి సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబం కష్టాల్లో ఉన్నదని తెలుసుకొని స్నేహితుడి కుటుంబానికి అండగా ఉండాలని అందరూ వాట్సప్ గ్రూపు ద్వారా కలిసి విరాళాలు వసూలు చేశారు. అలా వసూలు చేసిన డబ్బును స్నేహితుడి కూతురు పేరుమీద ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు.డిపాజిట్ బాండ్ తో పాటు దశదినకర్మలకు క్వింటా బియ్యాన్ని కుటుంబానికి ఈరోజు అందజేసి స్నేహం విలువను చాటి చెప్పారు. స్నేహితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. సంతోషంలోనే కాదు,కష్టాల్లోనూ తోడు ఉండేది స్నేహం మాత్రమే అని నిరూపించారు.... ఈరోజు స్నేహితుడి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు కృష్ణయ్య,శాంతకుమారి, జ్యోతి,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులు కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

## - పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం



**కరకగూడెం, ప్రభాతవార్త:**

మండలంలోని బట్టుపల్లి పంచాయతీ పరిధిలో గల రైతు వేదిక నందు నూతన రేషన్ కార్డులు ,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ..గడిచిన పది సంవత్సరాలలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురి చేశారని తెలిపారు. కానీ మీరు ఎంచుకున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేదలు ఆకలితో ఉండకూడదు అని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించాలి అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు.మండలంలోని 904 రేషన్ కార్డులకు గాను 2340 మంది కొత్తగా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా 5020 రేషన్ కార్డులకు గాను16730 మంది లబ్ధి పొందనున్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డు లేని వారికి కొత్తగా పేర్లను చేర్చారు.15 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 1501740 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇంటి పనులు పూర్తి చేసుకోవాలని నాలుగు విడతలుగా మీ అకౌంట్లో డబ్బు మంజూరు అవుతాయని ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయనటువంటి గొప్ప సాహసోపేత నిర్ణయం రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారుడికి ఆరు కిలోల సన్న బియ్యం పథకం అమోఘమైనదని ఈ సందర్భంగా తెలియపరుస్తూ మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకు వెళ్ళడం కోసం వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన మహిళలు లబ్ధిదారులు స్థానిక పాయం వెంకటేశ్వర్లుకి, ఇందిరమ్మ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్వో గంట ప్రతాప్ , ఎంపీడీవో, ఎంపీఓ మారుతి, సివిల్ సప్లయిస్ డి టీ శివకుమార్, టీపీసీసీ సభ్యులు చందా సంతోష్ కుమార్,మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,నాయకులుఎర్ర సురేష్ , మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన పాయం

**కరకగూడెం, ప్రభాతవార్త:** మండలంలోని బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల రైతు వేదికలో ఆరు లక్షల యాభై వేల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీవో, ఎంపీవో , సివిల్ సప్లయిస్ డి టీ శివకుమార్, టీపీసీసీ సభ్యులు చందా సంతోష్ కుమార్,మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,నాయకులు ఎర్ర సురేష్ ,మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నరు.



# ఏబిపిపిలో ఇద్దరికి ప్రాతినిధ్యం





**అశ్వాపురం(ప్రభాతవార్త):**

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ (ఏబిపిపి)కి అశ్వాపురం మండలం నుండి ఇద్దరికి చోటు లభించింది. అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన అంబటికర్ర శ్రీను(గురుస్వామి)ని ఈసీ మెంబర్ గా,సీతారాంపురం గ్రామానికి చెందిన తెల్లాకుల కృష్ణ తెలంగాణ వాలంటరీ కమాండెంట్ గా ప్రాతినిధ్యం కల్పించారు. నిన్న తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంచిర్యాల లోని నార్త్ ఇన్ హోటల్ నందు రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టపల్లి సంపత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు టి వి పుల్లంరాజు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర కమిటీ పునర్ నిర్మాణంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు చేయబడింది.




# కామ్రేడ్ అయోధ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11 :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్, కామ్రేడ్ బొల్లోజు అయోధ్యాచారి కుటుంబసభ్యులను సోమవారం రామానుజవరం గ్రామంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. తొలుత అయోధ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సీపీఐ పినపాక నియోజకవర్గ సరెడ్డి పుల్లారెడ్డి, జంగం మోహన్‌రావు, జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, యడారి రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీర్నాకి నవీన్, ఆవుల సర్వేశ్వరరావు, సీపీఐ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రభుత్వ ప్రత్యేకశ్రద్ధ

## - జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11 :**



విద్యార్థుల ఆరోగ్యంపట్ల రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ చూపుతుందని, విద్య, వైద్యానికి పెద్దఎత్తున ఖర్చుపెడుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నులిపురుగులు పిల్లల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని అన్నారు. 1 నుంచి 19ఏండ్లలోపు పిల్లలు పోషకాహారలోపం, రక్తహీనత, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువుతగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే నులిపురుగుల ప్రభావమని భావించాలన్నారు. ఆరోగ్య, కుటుంబసంక్షేమ శాఖ, నేషనల్ హెల్త్‌మిషన్‌ల ఆధ్వర్యంలో జాతీయ నిర్మూలనా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పిల్లలకు నులిపురుగుల సమస్యలను ఆరోగ్యశాఖ సిబ్బంది పూర్తిస్థాయిలో తగ్గించేందుకు టాబ్లెట్లు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు నిషాంత్‌రావు, తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, హైస్కూలు హెచ్ఎం నాగశ్రీ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయచైర్మన్ కూచిపూడి బాబు, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు గాండ్ల సురేష్, రహీం, పాల్వంచ రాములు తదితరులు పాల్గొన్నారు.



# కోటి 37 లక్షలతో.. భగీరథ ట్యాంకులకు భూమి పూజ

**- ప్రతి ఇంటికి నీళ్లు అందిస్తామన్న ఎమ్మెల్యే**

**ఇల్లందు, ఆగస్టు 11, ప్రభాతవార్త:**






మండలంలో ప్రతి గ్రామానికి, ఇంటింటికి మంచినీళ్లు అందిస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నదన్నారు. కేవలం 20 నెలల కాలంలోనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు తదితర అనేక కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిందన్నారు. ఇప్పటికే రైతులకు పెద్ద ఎత్తున రుణమాఫీ చేశామని, రైతు భరోసా ఇచ్చామని అన్నారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉందని, రైతులెవరు ఆందోళన చెందవద్దన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి అవసరాన్ని తీరుస్తామని, రానున్న కాలంలో పార్టీని, ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలను కోరారు. అంతకుముందు మండలంలోని మొట్లగూడెంలో రూ.32 లక్షలతో, ఒడ్డుగూడెం పంచాయతీలోని ఒడ్డుగూడెంలో రూ.20 లక్షలు, నెహ్రూ నగర్ లో రూ.20 లక్షలు, చల్ల సముద్రం గ్రామ పంచాయతీలోని వేములవాడ వద్ద రూ. 21లక్షలు, మర్రిగూడెం గ్రామపంచాయతీ లోని ఏడుప్పలగూడెంలో రూ.25 లక్షలు, మాణిక్యారం పంచాయతీలోని మంగయ్య గుంపులో రూ.18 లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ లకు భూమి పూజ చేశారు. అనంతరం రేపల్లెవాడ పంచాయతీలోని క్రాస్ రోడ్ వద్ద పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరువుల కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, నాయకులు మండల రాము, మెట్ల కృష్ణ, తాటి భిక్షం, సురేందర్, కృష్ణ ప్రసాద్, లలిత, పద్మ, చుక్కమ్మ, వెంకటమ్మ, శారద, పిఎసిఎస్ అధికారి హీరా లాల్ తదితరులు ఉన్నారు.

# ఇల్లందు ఏరియాలో జూలై నెల 62 శాతం బొగ్గు ఉత్పత్తి : జిఎం కృష్ణయ్య

**ఇల్లందు, అర్బన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**



ఇల్లందు ఏరియా పరిధిలోని జూలై నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం వి.కృష్ణయ్య తెలిపారు. సోమవారం నిర్వహించినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,జూలై 2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.13 లక్షల టన్నులకు గాను 1.33 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 62 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. 0.11 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.58 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్.సి.హెచ్.పి ద్వారా 0.42, ఇల్లందు ఏరియా లో మొత్తం 1.10 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. జూలై నెలలో 3 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటయి0చిన వార్షిక బొగ్గు లక్ష్యం 10.48 లక్షల టన్నులకు గాను 8.85 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 84 ఉన్నాము. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

# బాక్సింగ్ రింగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌లు

**చుంచుపల్లి, ఆగస్టు 11 - ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లాబాక్సింగ్ సెక్రెటరీ మట్టపర్తి రమేష్ కృషితో స్థానిక కొత్తగూడెం సి ఆర్ క్లబ్ లోని ఇండోర్ కోర్టులో నూతనంగా ఏర్పాటు చేసిన బాక్సింగ్ రింగ్ ను కొత్తగూడెం శాసనసభ్యు లు కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ పాటిల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం బాక్సింగ్ రింగుకు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేసినందుకు, వారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అర్చరి, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్, ఇంకా అనేక క్రీడల్లో క్రీడాకారులు భద్రాద్రి జిల్లాకు రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని తెలిపారు. త్వరలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు స్టేడియం నిర్మాణం కొరకు సింగరేణి వారితో మాట్లాడి స్థల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. స్టేడియం కు సంబంధించిన ప్రత్యేక నిధులను కలెక్టర్ చొరవతో అన్ని అంగులు ఉన్న స్టేడియాన్ని నిర్మించాలని తెలిపారు. ఇక్కడ పోటీ తత్వం ఏర్పడిన, కోచులు వారి నైపుణ్యంతో భద్రాద్రి జిల్లా మంచి బాక్సర్లు తయారుచేసి, వారు ఉన్నత శిఖరాలకు అధిరోహించేలా బాక్సింగ్ క్రీడాకారులు తయారు చేయాలని వారు కోరారు, అప్పుడు వారి పేరుతో నూతన బాక్సింగ్ రింగును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇక్కడ విచ్చేసిన ప్రతి ఒక్క క్రీడ సంఘాలకు, క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఈ నెల 21 నుంచి క్రికెట్ టోర్నమెంట్

**- 19వ తేదీ వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:**

అంబేద్కర్ ఐటీఐ కరస్పాండెంట్ వెలన్ కుమార్ ఆధ్వర్యంలో దొరయ్ స్వామి మెమోరియల్ రెడ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ నెల 21వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెలన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రామవరంలోని సాధన గ్రౌండ్‌లో ఈ పోటీలు ఉంటాయని, ప్రతీ క్రికెట్ ప్లేయర్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పాల్గొనే జట్లు ఈ నెల 19వ తేదీ సాయంత్రం 6 గంటల్లోపు తమ జట్టు వివరాలతో పాటు రూ.1500 చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ప్రతీరోజు నాలుగు మ్యాచ్‌లు నిర్వహించబడతాయని, విన్నర్స్ జట్టుకు రూ.25 వేలు నగదుతో పాటు ట్రోఫీ, రన్నర్స్ జట్టుకు రూ.15 వేలతో పాటు ట్రోఫీ, మూడవ బహుమతి ట్రోఫీ ఉంటుందని చెప్పారు. కేవలం రెడ్ టెన్నిస్ బాల్‌తో మాత్రమే పోటీలు జరుగుతాయని, ప్రతీ మ్యాచ్‌కి మ్యానాఫ్‌ది మ్యాచ్ ఇవ్వబడుతుందని, ఎవరి టీంలో వారు మాత్రమే ఆడాలని, 14 మంది ప్లేయర్స్ పేర్లు మొదట ఇవ్వాలని, వారు మాత్రమే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని, ఒక టీమ్‌లో ఆడిన వారు వేరొక టీమ్‌లో ఆడే అవకాశం ఉండదని చెప్పారు. ఎవరి కిట్, సేఫ్టీ వారిదే అని, నిర్వాహకులకు ఎలాంటి సంబంధం ఉండదని, షూ లేని వారిని ఆటలో అనుమతించరని, సేఫ్టీ లేకుండా ఆడి ఏదైనా జరిగితే ఎవరికి వారే బాధ్యత వహించాలని చెప్పారు. ఈ టీమ్ చెప్పిన రోజే అమౌంట్ పంపించాలని, అమౌంట్ పంపని టీమ్‌లు డ్రాలో ఉండదని, సమయానికి రాని జట్టుకు ప్రతీ 15 నిమిషాలకు ఒక ఓవర్ తగ్గించబడుతుందని, తుది నిర్ణయం అంపైర్లది, మేనేజ్‌మెంట్‌దే అని చెప్పారు., మరింత సమాచారం కోసం అప్పన్న - 957331515, నరేష్ - 8309664404, అశోక్ - 8919240311 న ంబర్లకు సంప్రదించాలని కోరారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# రైతు వ్యతిరేక విధానాలను రద్దు చేయాలి

**గుండాల, ఆగస్టు 11 ప్రభాతవార్త :**



కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాడని వాటిని తక్షణమే రద్దు చేయాలని అఖిలపక్షం నాయకులు కోరం సీతారాములు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాడని ఎస్ కె ఎం పిలుపుమేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను ఆనందిస్తూ నల్ల చట్టాలను రద్దు చేసినట్టు నటిస్తూ వెనక నుండి రైతులపై పెనుబారాన్ని మోపే విధంగా కుట్రలు చేస్తున్నారని అన్నారు. ట్రంప్ వేస్తున్న అడుగులకు మద్దతిస్తూ ఆ పన్నుల ద్వారా రైతులను ఇబ్బంది పెడుతున్న మోడీ ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందుకు ఈ నెల 13న జిల్లా కమిటీల పిలుపుల మేరకు ప్రతి మండల కేంద్రంలో అఖిలపక్షం ఆ పార్టీల అనుబంధం సంఘాల కార్యకర్తలతో నిరసన కార్యక్రమాన్ని చేస్తున్నామని అన్నారు. అఖిలపక్ష నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. రైతు పక్షాన జరిగే ఈ కార్యక్రమానికి రైతాంగం తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి నరేష్, మాస్ లైన్ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, సిపిఐ సహాయ కార్యదర్శి గడ్డం శ్రీను, న్యూ డెమోక్రసీ నాయకులు వై వెంకన్న, మానాల ఉపేందర్, ఈసం కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ రమేష్, మాస్ లైన్ నాయకులు తెల్లం రాజు, పునెం ఎం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నివారణ

**రుద్రంపూర్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:**




ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని, దాని దృష్టిలో ఉంచుకుని కాలనీల్లో గ్రూపులుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని, చోరీల నియంత్రణకు ఎంతగానో దోహదపడుతుందని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. సోమవారం కొత్తగూడెంటూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఈ నెల 4వ తేదీన రుద్రంపూర్ నాలా ఏరియాకు చెందిన సింగరేణి ఉద్యోగిని వాకపల్లి వెంకటరమణ ఇంట్లో జరిగిన చోరీని పోలీసులు చేధించినట్లు తెలిపారు. సోమవారం టూ టౌన్ పరిధిలోని 4 ఇంక్లైన్ ప్రభుత్వ ఐటీఐ వద్ద టు టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం చెందిన నారసాని రమేశ్, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మేదర బస్తి గొల్లగూడెం చెందిన ఓర్సు కుమార్‌లు ఇరువురు మోటార్ సైకిల్‌పై అనుమానాస్పదంగా వస్తున్నారు. వారిని అదుపులోకి తీసుకుని, సోదా చేయగా బంగారు వస్తువులు, నగదు కలిగి ఉండడంతో వారిని ప్రశ్నించడంతో ఈ నెల 4వ తేదీన రుద్రంపూర్ కు చెందిన రమణ ఇంటిలో దొంగతనం చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 22 తులాల బంగారం, 216 తులాల వెండి ఆభరణాలు, రూ.2.78 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు. అదే విధంగా కేవలం వారం రోజుల్లోనే చోరీ కేసును చేదించి సొత్తు రికవరీ చేసిన టూటౌన్ సీఐ ప్రతాప్, ఎస్సైలు కిషోర్, మనీషా, సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రివార్డులను అందజేశారు. ఈ విలేఖరుల సమావేశంలో సీఐ ప్రతాప్‌తో పాట సీసీఎస్ సీఐ రమాకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రలతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

*దమ్మపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త:*
ఆల్బెండజోల్ మాత్రలతో రోగనిరోధక శక్తి పెరుగడంతో పాటు విద్యార్థులకుమంచి ఏకాగ్రత ఉంటుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణపేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పట్వారిగూడెం, అంకంపాలెం, గండుగులపల్లి పాఠశాలలల్లో జరిగిన జాతీయ నులిపురుగుల నిర్మూలనకార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులకు నులిపురుగుల నివారణమందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1 నుండి 19సంవత్సరాల వయస్సు గల పిల్లల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. నులిపురుగుల వల్ల పిల్లల్లోపోషకాహార లోపం రక్తహీనత, ఎదుగుదల సమస్యలు వస్తాయని ఈ



సమస్యలునివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు లేదా సిరప్ ఇవ్వబడుతుందనిచెప్పారు. ఒక సంవత్సరం నుండి 5సంవత్సరాల పిల్లలకు సిరప్ రూపంలో5సంవత్సరాల పైబడిన వారికి మాత్రల రూపంలో ఇస్తారని వివరించారు. ఈ మాత్రలుతినడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి విద్యార్థులకు చదువులో ఏకాగ్రతపెరుగుతుందన్నారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటంలో తల్లిదండ్రులుఉపాధ్యాయులు అశ్రద్ధ వహించకూడదన్నారు. వ్యక్తిగత శుభ్రత పాటించడం, చేతులుశుభ్రంగా కడుక్కోవడం,



బూట్లు ధరించడం వంటి అలవాట్లతో నులిపురుగులురాకుండా తమని తాము కాపాడుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, దమ్మపేటమార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి, ఎంఈఓ కీసరి లక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బంది, మూడు పాఠశాలల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిడి కేసులు రద్దుచేయాలని కోరుతూ వినతి

*దమ్మపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని నాగుపల్లిలో గల 454 సర్వే నెంబర్ భూదాన బోర్డు భూమి లోసాగులోకి వెళ్లిన పేదలు, ఆదివాసీలు, దళితులపై ఫారెస్ట్ వారు ఎలాంటిసమాచారం ఇవ్వకుండా దాడులు చేసి పిడి యాక్ట్ లు నమోదు చేయడాన్ని తీవ్రంగాఖండిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం దమ్మపేటలోప్రదర్శన నిర్వహించి అనంతరం తహసిల్దార్‌కి, ఫారెస్ట్ ఆఫీసు నందు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఆవునూరి మధు మాట్లాడుతూ 454సర్వే నెంబర్ భూమి భూదాన బోర్డు కంట్రోల్ లో ఉందని 200 పైబడి దానిలోసభ్యత్వం కలిగి ఉన్నారని అట్టి భూములను పంచకుండా పెండిరగ్లో పెట్టడం వల్లపేద్కలెనటువంటి వారు సాగులోకి వెళితే వారికి సమాచారం ఇవ్వకుండా



ఎలాంటినోటీసులు ఇవ్వకుండా ఇండ్ల మీద పడి దాడి చేసి అక్రమంగా వారిపై పిడి కేసులునమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మహిళలు దళితులు పేదలపై దాడిచేసిన ఫారెస్ట్ వారిపై చర్యలు తీసుకోవాలని భూదాన బోర్డు కంట్రోల్లో ఉన్నభూమిని పేద ప్రజలకు పంచాలని, పజాస్వామ్యవాదులు మేధావులు ఖండిరచాలని ఆయనకోరారు. తక్షణమే 454 సర్వే నెంబర్లు ఉన్న భూమి 350 ఎకరాలు పైగా పేదప్రజలకు పంచాలని అది



పంచేవరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పోరాటాలునిర్వహిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె సీతారామయ్య. ఎస్ కే ఉమర్, దమ్మపేటములకలపల్లి దమ్మపేట మండల కార్యదర్శి కుంజ కృష్ణ నాయకులు ఆదినారాయణరాఘవులు నాగరాజు పామర్తి లక్ష్మయ్య పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పరకాలలక్ష్మి మరియు దళితులు పేదలు, పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి వద్దు!! ఆరోగ్యం ముద్దు

*అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త:*
ప్రగతి శీల యువజన సంఘం (పివైఎల్) ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి నుండియువత భవిష్యత్తును కాపాడుకుందామంటూ సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 50 మందితో మండలంలోని వినాయక పురం నుండి అశ్వారావుపేట పాత ఎంపిడిఓకార్యాలయం వరకు బైక్ ర్యాలీ జరిపి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులోడివిజన్ కార్యదర్శి బాడిస లక్ష్మణ్ రావు మాట్లాడుతూ యువతా డ్రగ్స్, గంజాయి మత్తు ఉచ్చులో వేళ్ళ బోకు నీ భవిష్యత్తు గురించి ఆలోచించుకోవాలియువతా మేలుకో డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కాలు మనకు వద్దు దూరంగా ఉండుఆరోగ్యానికి దగ్గరగా ఉందాం అని వారు యువతకు పిలుపు నిచ్చారు. యువతకుఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చెడు వ్యసనాలు డ్రగ్స్, గంజాయి,మద్యం మత్తు పదార్థాలు సేవిస్తూ జీవితాలను, కుటుంబాలను కోల్పోతున్నారని వారు అన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యం గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ఏర్కులెపారుతున్నాయి. ఈ క్రమంలో మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అనిఅన్నారు. ఈ



కార్యక్రమంలో మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శిగోకినెపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, కొమరంలక్ష్మణరావు, తెల్లం సత్యం, మడివి నాగేశ్వరావు, సోడెం రాంబాబు, సోడెంగంగరాజు, కొడె దుర్గారావు, తెల్లం వెంకయ్య, మడివి ముత్యాలు, కంగాలకన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు పంపిణీ

*దమ్మపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని నాచారం గ్రామంలో అ ఎమ్మెల్యే జారెఆదినారాయణ సోమవారం పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ క్రమంలోఅర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులనులబ్దిదారులకు ఎమ్మెల్యే జారె పంపిణీ చేశారు. అలాగే ప్రధాన కూడళ్ల వద్దహైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయించి ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ రేషన్ కార్డుల ద్వారా పేదలకు నిత్యావసరాలు సులభంగాలభిస్తాయని, ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ఎంతో ప్రామాణికమైనదని, గతపది సంవత్సరాలలో కొత్త రేషన్ కార్డు పొందని వారికి ఎంతో మేలుజరుగుతుందని పేర్కొన్నారు. అలాగే హైమాస్ట్ లైట్లతో రాత్రివేళ గ్రామాలలోభద్రత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భగవాన్‌రెడ్డి, దమ్మపేట సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, కాంగ్రెస్ పార్టీముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# 13 న బ్లాక్ డేకు రైతు కార్మిక సంఘాల పిలుపు



*దమ్మపేట రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త*
:కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను వద్దు చేయాలని 13వ తేదీన బ్లాక్ డే కు రైతు, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చ సెంట్రల్ ట్రేడ్ యూనియన్ పిలుపుమేరకు దమ్మపేట సిపిఎం కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డ లక్ష్మినారాయణ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము, తెలంగాణ రైతు సంఘం నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, సుంకిపాక ధర్మాలు పాల్గొని ప్రసంగించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశం పై 25 శాతం సుంకాలు విధించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అమెరికా సామ్రాజ్యవాదానికి నరేంద్ర మోడీ అమిత్ షా సలాం కొడుతూ, ఆదాని కార్పొరేట్ శక్తులు నూతన చట్టాలు తీసుకొచ్చి కార్మిక వ్యవసాయ రంగాల ప్రైవేటుపరం చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలంగా తెచ్చిన కార్మిక కోడ్లను రద్దు చేయాలన్నారు.రుణమాఫీలను నిరాకరిస్తూ కార్పొరేట్ లాభాల కోసం జంగిల్, జమీన్ అడవులపై వినాశకరమైన దాడిని ప్రభుత్వం కొనసాగిస్తుందని చట్టాలను ఉపయోగించి ప్రభుత్వ అభివృద్ధి పేరుతో బలవంతంగా భూసేక కొనసాగిస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తుందని, ఆదివాసీలను అభివృద్ధి పేరుతో అడవుల నుంచి గెంటేస్తుందన్నారు. అందులో భాగంగానే 13వ తారీకు తలపెట్టిన బ్లాక్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి బండూరి వీరబాబు, తోడెం దుర్గమ్మ, సిఐటియు నాయకులు మురాహరి రఘు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీను, ఏఐటీయూసీ నాయకులు బెజవాడ రాము తదితరులు పాల్గొన్నారు.

# నాగమణి మృతికి కేసీఆర్ సంతాపం

*దమ్మపేట రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త*



:పార్టీ వ్యవస్థాపక కార్యకర్త ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు తూ తూ నాగమణి మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ సంతాపం ప్రకటించారు. ప్రారంభ కాలం నుంచి పార్టీకి నాగమణి చేసిన సేవలను వారి ఉద్యమ కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. వారి మరణంతో శోక తప్త హృదయాలైనా కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మాజీ మంత్రి హరీష్ ను కలిసిన తాటి



*దమ్మపేట రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త*
:హైదరాబాదులోని కోకాపేటలో ని మాజీ మంత్రి హరీష్ రావును వారి నివాసంలో మర్యాదగా కలిసిన అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మాజీ ట్రైకాన్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు, కుమారుడు రవికుమార్. 14వ తేదీన తన మిత్రుడు శ్రీనివాసరావు కుమారుడు వివాహ ఆహ్వాన పత్రికను అందించి వివాహానికి మాజీ మంత్రి హరీష్ రావును ఆహ్వానించారు.

# డ్రైనేజీలు దాటి వచ్చిన ఆక్రమణలు

## బస్టాండ్ సెంటర్ వద్ద ట్రాఫిక్ సమస్య

కారేపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త

రహదారులను పరిరక్షి ంచాల్సి న ఆర్ అండ్ బి శాఖ మొద్దు నిద్రపోతుంటే ఆక్రమణదారులు యదేచ్ఛగా తమ నిర్మాణాలు కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో కొనసాగిస్తున్నారు కారేపల్లి రహదారి దుస్థితి చూసి గతంలో ఎంపీడీవో చంద్రశేఖర్ చరవతో డ్రైనేజీ పూడికతో పాటు అక్రమ నిర్మాణాలు తొలగించిన విషయం విధితమే అయితే గ్రామపంచాయతీ సరైన చర్యలు తీసుకోకపోవడం ఆర్ అండ్ బి అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం ఎప్పటిలాగే రహదారి ఆక్రమణలు షరామాములు అయిపోయాయి ప్రతినిత్యం రద్దీగా ఉండే కారేపల్లి రైల్వే స్టేషన్ కు వెళ్లే రహదారి మార్గంలో కూరగాయల దుకాణాలు చిరు వ్యాపారులు రహదారి మార్గంపైనవిక్రయాలు కొనసాగిస్తుండడంతో వాహనాల రాకపోకలు పాదచారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది రహదారులపై ఆక్రమణలను తొలగించాల్సి న పంచాయితీ సిబ్బంది నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తూ ఉదాసీనత గా వ్యవహరించడంతోని ఈ సమస్య ఉత్పన్నమవుతుందని విమర్శలు వస్తున్నాయి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి ప్రతిరోజు గ్రామ పంచాయతీల నుండి వందలాది మంది ప్రజలు ఇతర ప్రాంతాల వారు రైలు ప్రయాణం నిమిత్తం వెళ్లే ప్రయాణికులు స్టేషన్ బజార్ మార్గాన్ని ప్రయాణించాల్సి వస్తుంది ఇకపోతే రహదారి మార్గంపైనే వాహనాలు నిలిపివేయడంతో పాటు కొనుగోలు చేసే వ్యక్తులతో విపరీతంగా రద్దీ ఏర్పడుతుంది గత కొన్ని నెలల క్రితం ఈ మార్గంలో డ్రైనేజీ ఆక్రమణలు తొలగించడంతోపాటు రహదారి మార్గంపై దుకాణాలను తొలగించిన క్రమంలో



రాకపోకలకు మార్గం సుఖమమైంది అయితే ఇటీవల రాజీవ్ విగ్రహం వద్ద కూరగాయల దుకాణం ఏర్పాటు చేయడంతో పాటు డ్రైనేజీ దాటి కూల్ డ్రింక్ ట్రేలు దుకాణాల ముందు కట్టడాలు డ్రైనేజ్ దాటి ఏర్పాటు చేశారు. పలువురు డ్రైనేజీ దాటి రహదారి మార్గంపైనే రేకులు ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. ఇటీవల జిల్లా కలెక్టర్ కారేపల్లికి విచ్చేసిన సందర్భంగా డ్రైనేజీల విషయమై ఫిర్యాదు చేయడంతో తక్షణమే పరిశీలించాలని ఆదేశించిన ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదు. ఇకపోతే జిల్లా పరిషత్ పాఠశాల ముందు భాగంలో చిరు వ్యాపారులు మరల బండ్లు ఏర్పాటు చేసి



వ్యాపార కార్యక్రమాలు ప్రారంభించారు పాఠశాల కాలేజీ రహదారి ముందు ప్రతినిత్యం వందలాది మంది విద్యార్థులు కాలేజీకి వెళ్తూ ఉంటారు దీంతో మరొకసారి రహదారి మార్గంపై ప్రయాణం కష్టతరంగా మారింది కాగా హై స్కూల్ ఎదురుగా ఇవాళ డ్రైనేజీ పరిసరాల్లో పైప్ లైన్ ఏర్పాటు చేయడంతో చెత్తాచెదారం అడ్డుగా వచ్చి డ్రైనేజీ వాటర్ నిలిచిపోతుంది దీంతో ఈ ప్రాంతాల్లో దోమల తీవ్రత అధికం కావడంతో పాటు దుర్గంధం వెదజల్లుతుంది ఈ పరిస్థితి ఇలా ఉంటే రహదారులు భవనాల శాఖ సిబ్బంది గానీ పర్యవేక్షి ంచాల్సి న గ్రామపంచాయతీ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడమే ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని విమర్శలు వస్తున్నాయి కనీసం జరిమానాలు వేయటం కూడా గ్రామపంచాయతీ విస్మరించిందంటే అర్థం చేసుకోవాలి ఇటీవల అసెంబ్లీ ఎన్నికలకు ముందు పలువురు ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గతంలో మాదిరిగానే మరలా రహదారిపైకి ఆక్రమణలు వస్తూనే ఉన్నాయి ఇప్పటికైనా మండల అధికారులు గ్రామపంచాయతీ జోక్యం చేసుకొని డ్రైనేజీల ఆక్రమణలను తొలగించడంతోపాటు స్టేషన్ బజారు రహదారి మార్గంలో వాహనాల రాకపోకులకు అంతరాయం కలగకుండా

# రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా చేయాలి.

### .!పేరుకు లారీ లోడ్, అందులో వచ్చేది రెండు వందల యూరియా కట్టలు మాత్రమే

వైరా రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త:

.వైరా: ఖరీఫ్ సీజన్లో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని, ఎరువులు సరఫరా లో సహకార సంస్థలు, ప్రైవేటు డీలర్ల ద్వారా అవసరమైన మేరకు సరఫరా చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి అని డిమాండ్ చేస్తూ రైతులు సోమవారం పాలడుగు సొసైటీ గోదాములు వద్ద వ్యవసాయ అధికారి, సొసైటి అధికారులు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు యూరియా సరఫరా లేక రైతులు ఎదుర్కొంటున్న సమస్యను జిల్లా అధికారులుకు ఫోన్ లో వివరించారు. వైరా మండలం లో , ఇరవై వేల ఎకరాల విస్తీర్ణంలో



వరి, మరో పది వేల ఎకరాల్లో పత్తి సాగు అవుతుంది అని రెండు పంటలకు ఆగస్టు సెప్టెంబర్ నెలలు యూరియా వినియోగం అవసరం ఎక్కువగా ఉంటుంది అని వైరా మండలం లో రైతులకు అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయాలి అని వివరించారు . పేరుకు లారీ లోడ్ యూరియా వచ్చిన అందులో రెండు వందల యూరియా కట్టలు మాత్రమే ఉంటున్నాయి అని ఈ విధంగా యూరియా సరఫరా ఉంటే వైరా మండలం లో వేలాదిమంది రైతులు రోజు యూరియా కోసం పడిగాపులు పడే పరిస్థితి ఉంటుందని అన్నారు పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకోవడం సరైనది కాదు అని, రైతులకు అవసరమైన యూరియా ఇతర ఎరువులు సరఫరా లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని . ఎరువుల కోసం రైతులు మరియు వారి కుటుంబ సభ్యులు క్యూలైన్లలో నిలబడి కొనుగోలు చేయాల్సి న పరిస్థితి నెలకొంది అని అన్నారు, పత్తి కాపుదశ కు వస్తున్న నేపథ్యంలో ఎరువులు సరఫరా లో కోత లేకుండా చూడాలని కోరారు, ప్రైవేటు ఎరువులు దుకాణాలకు యూరియా తోపాటు ఇతర ఎరువులు సరఫరా లో ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రెండు రోజుల సమస్యలు లేకుండా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, సంక్రాంతి నర్స య్య, వెంపటి నాగేశ్వరరావు, గుమ్మా మురళి, బొల్లం రామయ్య, ఖాసిం , రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

## నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు

కామేపల్లి, ఆగష్టు 11 ప్రభాత వార్త :



మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ అన్నారు.కామేపల్లి మండలం టేకుల తండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశా విద్యార్థులకు నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజల్ మాత్రలను సోమవారం పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండే విద్యారంగంలో రాణించాలని,మంచి అలవాట్లను కలిగి ఉండాలని కోరారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.తొలుత పాఠశాల రిజిస్టర్ లు,తరగతి గదులు, పాఠశాల పరిసరాలు, మధ్యాహ్నం భోజన గది, ప్రత్యేకమైన భోజనశాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఆదర్శవంతంగా పాఠశాలను అన్ని రంగాల్లో నిలిపినందుకు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వీరన్న, రాజా నాయక్,సపావట్ కిషన్, జి.రాంబాబు, శంకర్, చంద్రి తదితరులు పాల్గొన్నారు

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలి

s కామేపల్లి,ఆగస్టు 11 ప్రభాత వార్త:

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పల్లెల్లో ప్రశాంత వాతావరణం నెలకొని ఉండాలని ఎస్సై బి.సాయికు మార్ కోరారు.అల్లర్లు, అరాచకాలు, అలజడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, పల్లెల్లో ప్రశాంత వాతావరణం, సీసీ కెమెరాలు ఏర్పాటు తదితర అంశాలపై సోమవారం మండల పరిధిలోని గోవింద్రాల,కొత్త లింగాల గ్రామాల్లో గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై సాయికుమార్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని కోరారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీస్ శాఖ చేస్తున్న కృషికి చేయూతని వ్వాలని అన్నారు.యువత మంచి అలవాట్లను కలిగి ఉండాలని కోరారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రత్నం,హెడ్ కానిస్టేబుల్ ఆనంద్,పోలీస్ సిబ్బంది సంపత్,కలాం, బా నోత్ రవి,ఆలోత్ శివ,లాకావత్ వీరన్న,గుగులోత్ సురేష్, లాకావత్ రాందాస్ నాయక్, బానోత్ హనుమ,హట్కర్ చిన్న,రాంబాబు,హట్కర్ కుమార్,దేవా,మూడ్ బద్య, బోడా మంగ్యాజీ నాయక్,విను వికాస్,రామ్ చందర్ పాల్గొన్నారు.




## వీడియో కాన్ఫరెన్స్‌రైతులంతా పాల్గొనండి

కామేపల్లి, ఆగష్టు 11 ప్రభాతవార్త:

మొక్కజొన్న,ప్రకృతి వ్యవసాయం పై కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి,పాతలింగాల, కొమ్మినేపల్లి రైతు వేదికలలో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి సోమవారం తెలిపారు. మండల పరిధిలోని రైతులు కాన్ఫరెన్స్ లో పాల్గొని సాగులో అవగాహన,మెలకువలను పెంపొందించుకోవాలని కోరారు.ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోవాలని అన్నారు.

## మండలానికి 1016 కొత్త రేషన్ కార్డులు మంజూరు

కామేపల్లి, ఆగష్టు 11 ప్రభాత వార్త:

కామేపల్లి మండలానికి ప్రభుత్వం నూతనంగా 1016 రేషన్ కార్డులను మంజూరు చేసిందని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ సోమవారం తెలిపారు.మండల పరిధిలోని ముచ్చర్ల లక్షీ ్మ ఫంక్షన్ హాల్ లో మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు యాడింగ్ రేషన్ కార్డులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు సకాలంలో పాల్గొని రేషన్ కార్డులను పొందాలని,ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు తాసిల్దార్ సుధాకర్ వెల్లడించారు.

## కోతులగుంపుతో తెగిన రైల్వే విద్యుత్ తీగ గంటన్నర నిలిచిన కాకతీయ ఎక్స్‌ప్రెస్

కారేపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త :

కారేపల్లి రైల్వే జంక్షన్‌లో కోతుల గుంపు సోమవారం భీభత్సం సృష్టించాయి. కోతులు కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని క్యాబిన్ వద్ద రైల్వే విద్యుత్ 2లెన్‌పై గెంతుతూ ఆటలాడాయి. ఒక కోతి విద్యుత్ తీగకు తాకటంతో దానికి విద్యుద్ఘాతం తలిగి పెద్ద శబ్దం వచ్చి అక్కడే మృతి చెందింది. ఆదే సమయంలో విద్యుత్ వైరు కూడా తెగి కిందకు వేలాడింది. విద్యుత్ వైరు తెగిన విషయం గమనించిన రైల్వే అధికారులు ఆదే సమయంలో కొత్తగూడెం నుండి సికింద్రబాద్ వెళ్తున్న కాకతీయ ఎక్స్‌ప్రెస్ ను స్టేషన్‌లో నిలిపివేశారు. రైల్వే 2లెన్ మరమ్మత్తులు చేసిన అనంతరం గంటన్నర తర్వాత కాకతీయ కు అధికారులు క్లియరెన్స్ ఇచ్చారు

## నులిపురుగు నివారణ మాత్రలను పంపిణి

కారేపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త :

సింగరేణి మండలంలోని పాఠశాలల్లో సోమవారం నులిపురుగు నివారణ మాత్రలను పంపిణి చేశారు. కారేపల్లి మోడల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, మండల వైద్యాధికారి బీ.సురేష్ లు అల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నులిపురుగులు ఎదిగి పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. చేతులు తప్పని సరిగా శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్‌రావు, పీఆర్ ఏఈ రాజశేఖర్,హెల్త్ సూపర్‌వైజర్ సూర్యం, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ

కామేపల్లి,ఆగష్టు 11 ప్రభాత వార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల లక్షీ ్మ ఫంక్షన్ హాల్ లో మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు రేషన్ కార్డులతో పాటు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపి ణీ చేయడం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి సోమ వారం తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అతిథులుగా హాజరవు తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతిని ధులు,యువజన కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘా ల నాయకులు,మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గంగారంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు...

**- ఆశా స్వచ్ఛంద సంస్థ చే విద్యార్థులకు 50 సైకిల్స్ పంపిణీ..**

*సత్తుపల్లి ఆగస్టు 11 (ప్రభాతవార్త :*

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టరు మట్ట రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం గంగారం దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ స్కూల్ లో గంగారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి వారి బృందం కొలగాని చెన్నారావు ఊకే రమేష్ కావేటి అప్పారావు తదితరుల ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ



సందర్భంగా హైస్కూల్లో చదువుతున్న పదవ తరగతి పేద విద్యార్థినులకు 50 మందికి ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సైకిళ్ళు పుట్టినరోజు కానుకగా పేద పిల్లలకు ఇవ్వడం జరిగింది. పేద పిల్లలకు సైకిల్స్ ఉచితంగా ఇచ్చిన ఆశ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు హై స్కూల్ హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు బృందం కృతజ్ఞతలుఅభినందనలు తెలిపింది.

## సత్తుపల్లి సింగరేణి కాలనీలో భద్రత ఏర్పాట్లు చేయండి..

**- ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ క్రాంతికుమార్..**

*సత్తుపల్లి ఆగస్టు 11 (ప్రభాతవార్త :*

సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి ఉద్యోగులు నివసిస్తున్న పి.వి.ఎన్ కాలనీలో వరుస దొంగతనాలు జరుగుతున్నందున కాలనీలో భద్రత ఏర్పాట్లు మెరుగుపరచాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ కు సోమవారం ఐఎన్టీయూసీ నాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో సత్తుపల్లి నుండి అత్యధిక బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరుగుతుందని ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేయాలని కోరారు. ఉద్యోగులు నివసిస్తున్న కాలనీలో భద్రత ఏర్పాట్లు మెరుగుపరచాలని కోరుతూ కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండడంవల్ల వరుసగా దొంగతనాలు జరుగుతున్నందున కాలనీ కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని యాజమాన్యం కాలనీలో భద్రతా నిమిత్తం చెక్ పోస్ట్ లు నిర్మించి సెక్యూరిటీ గార్డ్ ని నియమించాలని , కాలనీ చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని , కాలనీ ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని , ప్రహరీ చుట్టూ ఓవర్ హెడ్ లైటింగ్ ఏర్పాటు చేయాలని , సోలార్ ఫెన్సింగ్ తో పాటు సైరన్ మోగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని క్వార్టర్స్ మెయిన్ డోర్ కు సెంట్రల్ లాకులు ఏర్పాటు






చేయాలని క్రాంతి కుమార్ కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ సానుకూలంగా స్పందించి తమపై అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి దేవదాస్ , ఐఎన్టీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , నాయకులు రషీద్ , రఫీ , దావుద్ , సదానందం , పొట్టి కిరణ్ , శ్రీధర్ , వెంకటేశ్వర్లు , ఉప్పలయ్య , రాజేందర్ , సదానందం , మురళి , హఫీజ్ , కలవల శ్రీనివాస్ , కట్ట కృష్ణ , రవి కాంత్ , రామంచి రాజయ్య , కే.రవి ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## గంగారంలోని అటవీ భూముల సర్వే చేయండి..

**- బీజేపీ డిమాండ్...**

*సత్తుపల్లి ఆగస్టు 11 (ప్రభాతవార్త :*

సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని వివాదాస్పదంగా నెలకొన్న సర్వే నంబర్లు 133, 131, 40లోని అటవీ భూములను రక్షించేందుకు తక్షణ సర్వే నిర్వహించాలంటూ ఖమ్మం బిజెపి పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ బృందం, ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ శ్రీనివాసరెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేసింది. ఇటీవల హైదరాబాద్ కు చెందిన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి, స్థానిక రాజకీయ నాయకులతో కుమ్మక్కై 300 ఎకరాలకు పైగా అటవీ భూమిని ఆక్రమించడానికి అక్కడ ఉన్న కొండలను అడవిని ధ్వంసం చేసి ఆక్రమణకు ప్రయత్నించాడని, ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు గంగారం రైతులు నిరసన తెలపడంతో అతను వెనుదిరిగాడని చెప్పారు. ఇలాంటి అనేక అక్రమ ఆక్రమణలు జరుగుతున్నప్పటికీ, రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం వల్ల అటవీ భూములు మాయమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సర్వే నిర్వహించి, అటవీ భూములను డిక్లేర్ చేసి, ఆక్రమణదారులపై



చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ అంశంపై తమిళనాడు కర్ణాటక ఇన్ఛార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి సహకారంతో, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌లకు కూడా ఈ విషయాన్ని తెలియజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కరిని వీరంరాజు, సత్తుపల్లి మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ, సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు బానోత్ విజయ్, ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టా రాగామయి జన్మదిన వేడుకలు

*పెనుబల్లి, ఆగస్టు 11, (ప్రభాతవార్త :*



సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి జన్మదిన వేడుకలు పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా



నిర్వహించారు. వీ.ఎం. బంజర్ లోని ఆర్కే ఫంక్షన్ హాల్లో జరిగిన జన్మదిన వేడుకల్లో మట్టా రాగమయి జన్మదిన కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. జన్మదినం సందర్భంగా అనేక గ్రామాల్లో కేక్ కట్ చేసి ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులకు నోటుబుక్స్, పెన్ లు వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో రాజబోయిన. కోటేశ్వరరావు, గూడూరు. మాధవ రెడ్డి, నాయకులు మోరంపుడి. బాబూరావు, మిట్టపల్లి. కిరణ్, చీకటి.రామారావు, కీసర.శ్రీనివాస రెడ్డి,పిల్లి. నవజీవన్,మల్లెల. రాజా, చిన్న స్వామి, మాధవ రావు,భూక్యా. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు..

**- మెరిట్ విద్యార్థులకు నగదు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దంపతులు**

*సత్తుపల్లి ఆగస్టు 11 (ప్రభాతవార్త :*




ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక పాత సెంటర్ యుపిఎస్ స్కూల్లో సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండల, పట్టణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్ల ఆధ్వర్యంలో పట్టణ పాత సెంటర్లో యుపిఎస్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు మధ్య కేక్ కట్ చేసి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 1,50,000 లు పదవ తరగతిలో మెరిట్ వచ్చిన, విద్యార్థిని విద్యార్థులకు, తల్లి తండ్రులు లేని విద్యార్థులకు బాసరలో ఐఐటి వచ్చిన విద్యార్థులకు ప్రోత్సాహంగా వారికి నగదు బహుమతులను ఎమ్మెల్యే దంపతులు చేతుల మీదుగా అందించారు. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇమిడి ప్రసాద్ సహకారంతో వారి కుమారుడు డాక్టర్ ఇమిడి నిఖిల్ 2024 25 సంవత్సరంలో పదో తరగతిలో మండల స్థాయిలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ, తల్లిదండ్రులు లేని 45 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున, పదవ తరగతిలో ఫస్ట్ క్లాస్ వచ్చిన వారికి 3000 రూపాయలు సెకండ్ క్లాస్ వచ్చిన వారికి 2000 రూపాయలు మండల స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 10 వేల రూపాయలు చొప్పున, హనుమాన్ నగర్ అఖిల్ కుమార్తె సమీరా బాసర ఐఐటీలో ఉత్తమ ర్యాంకు సాధించినందుకు గాను ఆమెకు 20వేల రూపాయలు నగదు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు చేతుల మీదుగా ఆర్యవైశ్య సంఘం నాయకులు అందజేశారు. తను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి డాక్టర్ నయనని ప్రతి ఒక్కళ్ళు మంచిగా చదివి తల్లిదండ్రులు గురువులు మాటలు విని చదువుకున్న పాఠశాల కు పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దంపతులు విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, చల్లగుండ్ల నరసింహారావు గాదే చెన్నారావు ఆర్యవైశ్య ప్రముఖులు మొరిశెట్టి, సాంబశివరావు స్థానిక ఆర్యవైశ్యులుకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## వధూవరులను ఆశీర్వదించిన సండ్ర, తాత మధు

*కల్లూరు, ఆగస్టు 11, (ప్రభాతవార్త*



డిఎన్ పి ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన కస్తాల వారి వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు హాజరై నూతన వధూ వధూవరులైన కస్తాల నిహారిక కట్ట శ్రీకాంత్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిసి ఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దేవరపల్లి పట్టాభిరామ్, మాజీ జడ్పీటీసీ కట్ట బాబు, లక్కినేని రఘు, దేవరపల్లి భాస్కర్ రావు, మేకల కృష్ణ, పెడకంటి రామకృష్ణ, కమ్మి, సీహెచ్ కిరణ్, కళ్యాణ్, కిషోర్, రాయి సూర్య నారాయణ, షరాబు వెంకటేశ్వర రావు, పూసులూరి శ్రీనివాస్ రావు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి




**నేలకొండపల్లి,ఆగస్టు 11 (ప్రభాతవార్త)**:ఇంటికి పెద్ద దిక్కయిన రైతు ఏదైనా కారణంతో చనిపోతే ఆకుటుంబం వీధిన పడకుండా ఆదుకునేందుకు ప్రభుత్వం రైతుబీమా పథకాన్ని అమలు చేస్తోంది. ప్రతి ఏడాది పథకం కాలపరిమితి ఆగస్టు 14వ తేదీతో ముగుస్తుంది. వచ్చే ఏడాది అంటే 202526 సంవత్సరానికి గాను రైతు బీమా పథకం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు ఉన్న రైతుల జాబితాతో పాటు జూన్ 5వ తేదీ వరకు భూ భారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టాదార్ పాసు పుస్తకాలు పొందిన రైతులు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. అర్హులైన రైతులు ఈ నెల 13వ తేదీ లోగా తమ వివరాలతో సంబంధిత ఏఈవోలను సంప్రదించి నమోదు చేసుకోవాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.రైతు తరపున ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తూ పథకాన్ని అమలు చేస్తోంది. 18 నుంచి 59 ఏళ్ల వయస్సున్న రైతులు ఈ పథకానికి అర్హులు.నేలకొండపల్లి మండలంలో మొత్తం 20,436 మంది రైతులు ఉండగా, వారిలో గతేడాది12,708 మంది రైతు లను అర్హులుగా గుర్తించి పథకంలో భాగస్వామ్యం చేశారు. వారిలో 67 మంది రైతులు వివిధ కారణాలతో చనిపోగా, రైతు బీమా కింద ఆయా కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించి.రైతు బీమాను సద్వినియోగం చేసుకోండి మండల ఏవో యం.రాధ వెల్లడిఅర్హులైన రైతులందరికీ రైతు బీమా పథకం వర్తింపు చేస్తామని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి యం.రాధ స్థానిక విలేకరులకు తెలిపారు.మండలంలో కొత్తగా 685 పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చాయి. కొత్త రైతులు ఈనెల 13వ తేదీ లోగా దరఖాస్తులు అందజే యాలి. రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, నామినీ ఆధార్ కార్డుతో సంబంధిత ఏఈవోలను సంప్రదించాలి. అర్హులైన రైతులందరినీ ఈ పథకంలో భాగ స్వామ్యం చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఆమె చెప్పారు. అర్హులైన రైతులు రైతు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# నులి పురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవితం



**నేలకొండపల్లి, ఆగస్టు 11 (ప్రభాతవార్త)**;నులిపురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు ఎంపీడీవో యం. యర్రయ్య వెల్లడించారు. నులి పురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని అందుకోసం చిన్నారులకు నులి పురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా ఇవ్వాలని వారు చెప్పారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకుని సోమవారంనేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చెరువుమాధారం ప్రభుత్వ పాఠశాలలో మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు ఎంపీడీవో యం. యర్రయ్య, మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ చిన్నారుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపానికి నులి పురుగులే ప్రధాన కారణమని, వీటిని పట్టించుకోకపోతే ప్రాణాంతక పరిణామాలు సంభవిస్తాయని ఆయన అన్నారు. మండలం లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ జరుగుతున్నదని చెప్పారు. నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 6,478 మంది పిల్లలకు మాత్రలు అందించడం లక్ష్యంగా చేపట్టినట్లు ఆయన చెప్పారు.పిల్లలకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని తల్లిదండ్రులుఅందించాలంటే, ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా భాగస్వాములు కావాలని ఆయన చెప్పారు.1 నుండి 19 సంవత్సరాల వయసు గల చిన్నారులకు మాత్రలు వైద్య సిబ్బంది అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆరోగ్య కారణాల వల్ల 11న మాత్రలు తీసుకోలేని వారికి, ఈ నెల 18వ తేదీన తప్పనిసరిగా మాత్రలు మింగించబడతాయని ఆయన అన్నారు. మండలం లోని ప్రతి చిన్నారికి నులి పురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా అందజేయున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువుమాదారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, వైద్యాధికారులు డాక్టర్ ఎండి సన, డాక్టర్ ఎన్.నాగమణి, డాక్టర్ బి.అర్జున్ గౌతమ్ ,హెచ్.ఈ.ఓ బి.వీరన్న , సిస్టర్స్ రోహిణి, భవాని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి బీసీలకు వ్యతిరేకం



**కోదాడ, ఆగస్టు 11, (ప్రభాతవార్త)**:కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు విమర్శించారు . బీసీలకు 42 శాతం రిజర్వేషలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కోదాడ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డి టి దుగ్యాల సతీష్ కు వినతి పత్రాన్ని అందజేశారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ తన మూల సిద్ధాంతంలోనే రిజర్వేషన్లకు వ్యతిరేకమని, రాజ్యాంగబద్ధంగా సంక్రమించాల్సిన రిజర్వేషన్లను మోడీ సర్కార్ అడ్డుకుంటుందని విమర్శించారు. తెలంగాణ పట్ల మోడీ సర్కార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడం ద్వారా స్థానిక సంస్థలతోపాటు విద్యా, ఉద్యోగాల్లో, ఉపాధిలో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేంత వరకు ఐక్య ఉద్యమాలు చేస్తామని, పోరాటాల ద్వారానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమని , అందుకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జుట్టుకొండ బసవయ్య, బత్తుల ఉపేందర్ , కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు , ఎస్కె సైదా, దేవర వెంకటరెడ్డి, మన్యం వెంకటయ్య, దాసరి శీను, ఎస్.కె రహిమాన్, మరియన్న, జంగాపల్లి సాయి, రాముడు, వెంకన్న పాల్గొన్నారు.

# చట్టబద్ధత కల్పించాలని నిరసన

**నడిగూడెం, ఆగస్టు 11, (ప్రభాతవార్త)**: బీసీ రిజర్వేషన్ చట్టబద్ధతకై ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించటంలో బిజెపి ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని పోరాటం తోనే చట్టబద్ధత వస్తుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల్లో ,విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధత కై రాష్ట్ర ప్రభుత్వం ఒంటరిగా కాకుండా అఖిలపక్ష పార్టీలతో ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో వివిధ రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు బీసీ సంఘాలు మేధావులు కవులు కళాకారులు విద్యార్థులు పాల్గొని రిజర్వేషన్ల చట్టబద్ధతకై ఉద్యమించాలని రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆర్డినెన్స్ తీసుకురావటం స్వాగతిస్తునామని ఆ రిజర్వేషన్లకు చట్టబద్ధతకై జరిగే పోరాటంలో అన్ని పక్షాల మద్దతును కూడగట్టాలని అన్నారు. కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ అనేక మాయమాటలు చెప్పి బీసీలను మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు చట్టబద్ధతకై తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడం ద్వారా 42 శాతం రిజర్వేషన్లకు పూర్తిగా చట్టబద్ధత కల్పించబడుతుందని ఆయన అన్నారు




## పిల్లలను రక్తహీనత నుండి కాపాడండి..



**కూసుమంచి, ఆగస్టు 11 (ప్రభాతవార్త) :** కూసుమంచి మండలంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల్లో, పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను కూసుమంచి మెడికల్ ఆఫీసర్ సాయికుమార్ సిబ్బంది ఆధ్వర్యంలో 300 మంది పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అజిత్ కుమార్ మాట్లాడుతూ కడుపులో నులిపురుగులు ఉండడం వల్ల బాల, బాలికల్లో పోషకాహార లోపం, రక్తహీనత, పెరుగుదల తగ్గుతుందని అందుకే ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏఎన్ఎంలు క్రిష్ణవేణి, సునీత, కేజీబీవీ ఏఎన్ఎం సరిత, వైద్య సిబ్బంది, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



**నడిగూడెం, ఆగస్టు 11, (ప్రభాతవార్త) :** స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళా శాలలో సోమ వారము త్రిపుర వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వ ర్యంలో నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, హెల్త్ సూపర్వైజర్ చంద్రశేఖర్ రాజు బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ టాబ్లెట్లు వేసుకుంటే నులిపురుగులను నివారించి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయన్నారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు బాల బాలికలు ఈ మాత్రలను వేసుకోవాలని సూచించారు. ఈ టాబ్లెట్ల ఉపయోగాన్ని తెలియజేశారు.

## విద్యార్థుల ర్యాలీ

**నడిగూడెం, ఆగస్టు 11, (ప్రభాతవార్త):** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నడిగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సోమవారంఅవగాహన ర్యాలీ నిర్వహించారు.నడిగూడెం లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు అంగన్వాడి సెంటర్లలో 119 సంవత్సరంలో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూరిబా బాలికల విద్య నిలయం, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడి సెంటర్స్, సాయి పబ్లిక్ స్కూల్, విజన్ పబ్లిక్ స్కూల్, ఎస్వీఆర్ టెక్నో స్కూల్ లలో ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ,పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్ రాజు, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎంలు సుజాత, రాధ, ఆశాలు శ్రీ లక్ష్మీ, లక్ష్మీ , సైదమ్మ, సునీత విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అడ్డదారిలో ఆరోగ్య మిత్ర

**ప్రైవేట్ ఆస్పత్రులకు కేసులు పంపిస్తూ సొమ్ము చేసుకుంటున్న కేటుగాళ్లు**

**ఆరోగ్యశ్రీ సేవలకు విఘాతం**




ఖమ్మం ఆగస్టు 11, ప్రభాతవార్త: ఆర్ఎంపీల తరహాలో ఇప్పుడు ఆరోగ్య మిత్ర సేవలు డబ్బుకు దాసోహం అవుతున్నాయి. ఎవరు డబ్బు ఆశ చూపితే ఆయా ప్రైవేట్ ఆసుపత్రులకు కేసులను పంపిస్తూ అందిన కాడికి దండుకుంటున్న వ్యవస్థ ఇప్పుడు ఆరోగ్యశ్రీ పరిధిలో సేవలు అందించాల్సిన ఆరోగ్య మిత్రులు అడ్డదారులు ఎంచుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ కింద రోగులకు సేవలు అందించాల్సిన ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఆరోగ్య శ్రీ హెల్ప్ డెస్క్ ఆరోగ్య మిత్ర బృందం తమ సేవలు నిరుపేదలు, అట్టడుగు వర్గాలకు ఆరోగ్యశ్రీ పరిధిలో ఉన్న రోగులకు ఉచితంగా తమ సేవలు అందించాల్సి ఉండగా అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ఉండటం తీవ్ర చర్చని అంశంగా మారింది. ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయాల్సిన ఆసుపత్రికి ఎవరైనా పేషంటు వస్తే వారి వివరాలు తెలుసుకొని అందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ మెరుగైన వైద్య సేవలు ఉచితంగా ఎలా పొందాలో రోగి వారి బంధువులకు అందివ్వాల్సి ఉంటుంది. కానీ ఎవరైనా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చారంటే చాలు వారి వివరాలు తెలుసుకొని ఆరోగ్యం శ్రీ పరిధిలోకి వచ్చే కేసులను కూడా కొందరు ఆరోగ్య మిత్రులు వారికి నచ్చిన ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. పలాని గ్రామం నుంచి పలాని కేసు వచ్చిందని ఆ కేసు మీ ఆస్పత్రికి పంపిస్తున్నామని ముందుగానే సమాచారం అందిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో కేసు వచ్చాక వైద్యం పొంది తిరిగి ఇంటికి వెళ్లే వరకు ఆరోగ్య మిత్రులు ఆ కేసు వివరాలను ఎంత ఖర్చు అయింది ఎంత డబ్బులు చెల్లించారు వాటికి రావాల్సిన పర్సంటేజ్ లెక్కలు వేసుకొని అందిన కాడికి డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పుడు వరకు ఆర్ఎంపీలు వారు చేసే వ్యవహార శైలి అందరికీ తెలియనిది కాదు. ఓపి తీసుకున్న సమయం నుంచి వైద్య పరీక్షలు ఎక్స్ రేలు, సిటీ స్కాన్, అనేక రకాల పరీక్షలకు అయ్యే ఖర్చు మందులు చెప్పుకుంటూ పోతే నుంచి ఆయా కేసుల నుంచి వసూలు చేసిన సొమ్ములో ఆర్ఎంపీలకు పర్సంటేజ్ రూపంలో ఏ విధంగా అయితే డబ్బులు దండుకుంటున్నారో అదే తరహాలో ఇప్పుడు ఆరోగ్యశ్రీ మిత్రులు ఆ పంథా ను ఎంచుకోవడం విశేషం.కొందరు ఆరోగ్య మిత్రులు ఒక ముఠాగా ఏర్పడి ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు ఇచ్చే విందులు, గిఫ్టు తీసుకుంటూ వారి సేవలో సామాన్య ప్రజలకు సేవ చేయడానికి కాకుండా వారి సొంత సోలాభం కోసం అమాయకులను రిఫర్ చేస్తూ సొమ్ము చేసుకోవడం ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తుంది. ఆరోగ్యశ్రీ పరిధిలో సేవ చేయాల్సిన ఆరోగ్య మిత్ర సిబ్బంది ఇలా అడ్డదారులు తొక్కుతుంటే నివారించాల్సిన మేనేజర్ వాటిని మరింత ప్రోత్సహించే విధంగా వ్యవహరిస్తూ ఉండటం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఆరోగ్యశ్రీ సేవలు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే ఇటువంటి వారివల్ల సర్కార్ కు చెడ్డపేరు వచ్చే ప్రమాదం కూడా లేకపోలేదు. ఖమ్మం నగరంలో కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు డబ్బు ఆశ చూపి తమ ఆస్పత్రికి కేసులు వచ్చే విధంగా ఆరోగ్య మిత్రులు తమకు సమాచారం అందివ్వాలని అందుకు అవసరమైన పారితోషకాన్ని అందిస్తామని ఆశ చూపి కేసులను తమ వైపు తిప్పుకోవడం గొలుసు కట్టు చేనుల మిత్రులు మారిపోవడం విశేషం. ప్రైవేట్ ఆస్పత్రులు ఇచ్చే సొమ్ముకు, విందుకు, వినోదాలకు దాసోహం అయ్యి ప్రభుత్వానికి వచ్చే మంచి పేరును రాకుండా చేయడం నెట్వర్క్ వ్యవస్థ నిద్రావస్థలో ఉంది అనడానికి నిదర్శనంగా మారింది. ఆరోగ్యశ్రీ హెల్ప్ డెస్క్ మిత్రులను గాడిలో పెట్టాల్సిన వారే దారి తప్పడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి దారి తప్పుతున్న ఆరోగ్యశ్రీ మిత్రులను దారిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు. ఆరోగ్యశ్రీ సేవలకు ఉన్న మంచి పేరును కొనసాగించేందుకు ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నారు.

# అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**3458 విద్యాసంస్థలలో 119 సంవత్సరాల పిల్లలందరికి మందులు పంపిణీ**

**ఆగస్టు 18న మరోమారు మాత్రల పంపిణీ నిర్వహణ**

**నులిపురుగుల నివారణ అల్బెండజోల్ మందుల పంపిణీ ప్రారంభించిన కలెక్టర్**

ఖమ్మం, విద్యా విభాగం ఆగస్టు11, ప్రభాతవార్త: చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే నులి పురుగులను అల్బెండజోల్ మాత్రల ద్వారా పూర్తిస్థాయిలో నిర్మూలిస్తే పిల్లలకు రక్షణతో ఆరోగ్యం బాగుంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఎన్ఎస్పీ క్యాంప్ రోడ్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యా, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను స్వయంగా అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న 3,11,317 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. నులిపురుగుల నివారణ పంపిణీ కోసం జిల్లాలో మొత్తం 3458 విద్యాసంస్థలలో ఏర్పాట్లు చేశామన్నారు. పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులిపురుగుల బారి నుండి రక్షణ పొంది, ఎనిమియా తదితర జబ్బులు రాకుండా మానసిక, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని అన్నారు. వ్యక్తిగత పారిశుద్ధం పట్ల జాగ్రత్త వహించాలని, అంటు వ్యాధులను నివారిస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.జిల్లాలోని అన్ని సామాజిక, ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలలు, అంగన్ వాడి కేంద్రాలలో, ప్రభుత్వ , ప్రభుత్వేతర పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, సాంకేతిక కళాశాలలో మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నేడు నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోని విద్యార్థులకు ఆగస్టు 18న మరోమారు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.విద్యార్థులు వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, చిన్న వయసు నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, ఆరోగ్యవంతమైన నడవడికతో మంచిగా చదువుకోవాలని తెలిపారు. నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అందరు సద్వినియోగం చేసుకోవాలని , తప్పనిసరిగా 19 సంవత్సరాలలోపు వయస్సు కల్గిన ప్రతి ఒక్కరు నివారణ మందులు వేసుకోవాలని అన్నారు. జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, పెద్ద వాళ్ల కంటే పిల్లల ఆరోగ్యంపై నులి పురుగుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పిల్లలకు అందే పోషకాలను ఇవి తీసుకోవడం ద్వారా వారిలో ఎదుగుదల లోపం కనిపించడంతో పాటు ఇతర సమస్యలకు కారణమవుతాయని అన్నారు. పిల్లల్లో నులి పురుగులు ఉంటే ఆరోగ్య సమస్యలతో పాటు ఎదుగుదల లోపిస్తుందని, రక్తహీనత, పోషకాల లోపంతో చిన్నారులకు పౌష్టికాహారం అందించినా ఉపయోగం ఉండదని, 1నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున వేసుకొని పూర్తిగా నమలమని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతిబాయి, ఉపాధ్యాయులు, వైద్యాధికారులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఉద్యోగదారుల మధ్య వారధిగా డీ.ఈ.ఈ.టీ :అదనపు కలెక్టర్

**డీ.ఈ.ఈ.టి. పై యువతకు అవగాహన కల్పించాలి**

**మిషన్ భగీరథ పైప్ లైన్ దెబ్బతినకుండా జాగ్రత్తలు**

ఖమ్మం, ఆగస్టు 11, ప్రభాతవార్త : ఉద్యోగార్థులు, ఉద్యోగదారుల మధ్య వారధిగా డీ.ఈ.ఈ.టీ పని చేస్తుందని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లు అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణపై సంబంధిత అధికారులకు వివరించి తమ శాఖ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.డీ.ఈ.ఈ.టీ ప్లాట్ ఫార్మ్ , యాప్ పని తీరు పై సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ.. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ యాప్ ను నిరుద్యోగులు డౌన్ లోడ్ చేసుకుని తమ రెజ్యూమ్ అప్ లోడ్ చేస్తే, మార్కెట్ లో వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఉన్న ఉపాధి అవకాశాలు లభిస్తాయని, పరిశ్రమలకు, నిరుద్యోగులకు వారధిగా డీ.ఈ.ఈ.టి పని చేస్తుందని అన్నారు. డీ.ఈ.ఈ.టి. యాప్ ద్వారా ఇంటర్న్ షిప్, అప్రెంటిస్ షిప్ వివరాలు, నైపుణ్య శిక్షణ సంస్థ వివరాలను, జాబ్ మేళా వివరాలు సమాచారం రెగ్యులర్ గా అందిస్తుందని అన్నారు. డీ.ఈ.ఈ.టీ పోర్టల్ పై ప్రజలలో, యువతలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. జిల్లాలోని విద్యాసంస్థలతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు ఈ పోర్టల్ తెలిసేలా చూడాలని అన్నారు. అనంతరం డిఈఈటి గోడ పత్రికను ఆవిష్కరించారు.రోడ్డు నిర్మాణ సమయంలో అధికారులు జాయింట్ సర్వే చేయాలిఆర్ అండ్ బీ, ఎన్.హెచ్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లాలో చేపట్టే రోడ్డు నిర్మాణ పనుల వల్ల మిషన్ భగీరథ పైప్ లైన్ లు దెబ్బ తినకుండా చూడాలని అన్నారు. నూతన రోడ్ల మంజూరు సమయంలో త్రాగునీటి పైప్ లైన్ తరలింపు పనులకు అంచనాలు రోడ్డు నిర్మాణ వ్యయంలో పెట్టాలని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు జాయింట్ గా తనిఖీ నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.22 లక్షల గంజాయి పట్టివేత..

**-ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయి స్వాధీనం**

**-చాకచక్యంగా ఛేదించిన ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం**

భద్రాచలం, ప్రభాతవార్త:




ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 43 కేజీల గంజాయిని తరలిస్తుండగా ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీమ్ పట్టుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.22 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.హైదరాబాద్‌కు చెందిన ఒక అద్దెకారును కిరాయికి తీసుకొని కారులో ఒరిస్సా ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి కారులో 43 కిలోల గంజాయిని తీసుక వస్తు ఉండగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీంకు పట్టుబడ్డాడు.సురేందర్ సింగ్ (23) రాజ్‌కోట్, రాజస్థాని స్వంత స్వగ్రామం కాని చాల కాలంగా హైదరాబాద్‌లో నివాసముంటున్న సురేందర్ గత కొంత కాలంగా గంజాయి అమ్మకాలు సాగిస్తున్నాడని విచారణలో వెల్లడయ్యింది.భద్రాచలం ఇసుక స్టాండ్ సమీపంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం టీమ్ ఎస్సై శ్రీధర్‌రావు, హెడ్‌కానిస్టేబుళ్లు ఎంఏ ఖరీమ్, జి.బాలు, కానిస్టేబుళ్లు వెంకట్, సుధీర్, హరీష్, వీరబాబు, ఉపేందర్‌లు కలిసి పక్కా సమాచారం మేరకు వాహనాల తనిఖీలు చేపట్టారు.తెలంగాణకు చెందిన కారులో గంజాయిని స్వాధీనం చేసుకొని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.గంజాయిని పట్టుకున్న ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్స్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి .గణేష్ అభినందించారు.

## ఇందిరమ్మ కాలనీ భూములపై విచారణ చేపట్టాలి

**- అధికారులు స్పందించకుంటే నిరసన దీక్ష చేపడతాం**

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:



కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం ఇందిరమ్మ కాలనీలో భూములలో జరుగుతున్న నిర్మాణాలపై, జరుగుతున్న అక్రమ లావాదేవీలపై సమగ్ర విచారణ చేపట్టాలని,భూములను ఆక్రమించుకొని భూదందా చేస్తున్న నాయకులపై చర్యలు తీసుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సోమవారం గ్రీవెన్ డే సందర్భంగా పిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జీకే ఓపెన్ కాస్ట్ బొగ్గగని విస్తరణలో భాగంగా 7ఇంక్లైన్ లో ఇల్లులు కోల్పోయిన సుమారు 1060 మందికి ఇందిరమ్మ పథకం ద్వారా స్థలాలు కేటాయించడం జరిగిందని ఆ తరువాత కాలక్రమేనా నిధులు సరిపడా రాక,సరైన మౌళిక వసతులు లేక నిర్మించుకున్న ఇళ్ళలోకి జనాలు రాక అసంపూర్తిగా వదిలేసిన గృహాలు చాలా ఉన్నాయన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఇందిరమ్మ పథకం రద్దుతో లబ్దిదారులు గృహ నిర్మాణాలు చేసుకోకపోవడంతో భూములను ఇటీవల కాలంలో కొంతమంది మాజీ ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు దళారీల అవతారమెత్తి అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు.అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలు జరుగకుండా,అమ్మకాలు జరగకుండా చూడాలని లేని యెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్దయెత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,పూణెం మురళి,గజ్జెల శంకర్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో మల్టీ డిపార్ట్‌మెంట్ టీం నిర్వహణపై సమీక్ష

రుద్రంపూర్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, యూనియన్ ప్రతినిధులతో మల్టీ డిపార్ట్మెంట్ టీం నిర్వహణ, దాని యొక్క ఆవశ్యకతను తెలియజేసే సమీక్ష సమావేశం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జీఎం ఎం. షాలేం రాజు హాజరుకాడమైనది.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగుదారులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో బాగంగా మన కొత్తగూడెం ఏరియాకు మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు, 16 నుంచి 18వ తేదీ వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని ఉపరితల గనులు, అండర్ గ్రౌండ్స్ డిపార్ట్మెంట్లలో ఈ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలియజేయడం జరిగింది.ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచడంలో, సంస్థను ముందుకు తీసుకుపోవడంలో వారి బాధ్యత ఎంతుందో తెలుసుకుంటారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్.ఓ.టు జీఎం జి.వి. కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజీఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, ఎజీఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. శ్రీరమేష్, ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్, ఎం.వి. నరసింహారావు, వివిధ విభాగాల అధిపతులు, ఇతర అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

రుద్రంపూర్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:




సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జీఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం 79వ స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సివిల్ డిపార్ట్మెంట్, పర్సనల్ డిపార్ట్మెంట్, ఏరియా వర్క్‌షాప్ అధికారులతో కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.షాలేంరాజు ముఖ్య అతిదిగా హాజరై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... ఎవరికి కేటాయించిన పనులు వారు సంబంధిత అధికారులతో కలసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. అలాగే పరిసర ప్రాంత ప్రజలు మరియు పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు ఎస్.ఓ.టు జీఎం జి.వి. కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజీఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, ఎజీఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, డిజిఎం (ఈ ఎం) టి. శ్రీకాంత్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

## బొల్లోరిగూడెంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**- పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని**

పాల్వంచ టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మీ అధ్యక్షతన తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, విద్యా సంస్థలో సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం జరిగింది.పాల్వంచలోని బొల్లోరిగూడెంలో ఉన్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యేకూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పేగు నులిపురుగులను తొలగించడానికి, పిల్లలలో రక్తహీనతను నివారించడానికి సంవత్సరానికి రెండుసార్లు నులిపురుగుల నిర్మూలన మాత్ర తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను అధికారులు నొక్కి చెప్పారు. డీఎంహెచ్‌వో జయలక్ష్మీ విద్యార్థులకు సరైన చేతులు కడుక్కోవడానికి పద్ధతులను కూడా ప్రదర్శించారు. దీని తరువాత, నులిపురుగుల నిర్మూలన చొరవలో భాగంగా విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు ఇచ్చారు.సోమవారం తొలిరోజు జిల్లాలో మొత్తం 3,04,903 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు ఇచ్చామని తెలియజేశారు. ఆగస్టు 18న జరగనున్న మాప్అప్ రౌండ్ సమయంలో మిగిలిన పిల్లలను కవర్ చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి, ప్రోగ్రామ్ ఆఫీసర్ తేజశ్రీ, సీహెచ్‌వో నాగభూషణం, ప్రిన్సిపాల్ పర్వీన్ ఉన్నారు.

## ఏరియా వర్క్ షాప్‌లో జరిగిన గేట్ మీటింగ్

రుద్రంపూర్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:



ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ ఎండి సత్తార్ పాష ఆధ్వర్యంలో వర్క్ షాప్‌లో సోమవారం గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని మాట్లాడుతూ... ఈ నెల 14వ తేదీ గురువారం రోజున కొత్తగూడెం ఏరియాలో ఉన్న మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలోనీ ఉద్యోగులందరూ జి.ఎం ఆఫీస్ ఎదుట జరిగే ధర్నా కార్య క్రమంలో పాల్గొనవలసిందిగా ఉద్యోగులను కోరడమైనది, ముఖ్యంగా కార్మిక లోకానికి గత నెలలో జరిగిన బోర్డు వల్ల ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఐఎన్టియుసి భావిస్తు న్నది అందువలన ఆ బోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని కోరుతున్నాం, అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్, ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని, అధికారుల లాగా పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలనికోరుతున్నాం, సింగరేణిలో రానున్న రోజులలో భూగర్భగ నులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, ఏరియాలో ఉన్న చాలా క్వార్టర్స్ శిథిలావస్థలో ఉన్నాయని, వాటి స్థానంలో కొత్త క్వార్టర్స్‌లలో అన్ని సదుపాయాలు కల్పించాలి,మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమో షన్ పాలసీని తీసుకురావాలని కోరుతున్నాము. ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, రిఫరల్ సిస్టంను మార్చలని మైన్ యాక్సిడెంట్ అయినప్పుడు యాక్సిడెంట్కు గురైన కార్మికుడికి వెంటనే కార్పొరేటర్ హాస్పిటల్ కి పంపించే విధంగా చూడాలి, 35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఆర్.సి హెచ్.పి, ఫిట్ కార్యదర్శి డి.శంకర్ బాబు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సంఘవిర ఐమన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జ వెంకటస్వామి, సలిగంటి తిరుపతి, అసిస్టెంట్ సెక్రటరీ, జయరాజ్, చందులాల్, కిరణ్ కుమార్, సముద్రాల శ్రీనివాస్, కృష్ణ, కట్ట.నరసింహ, బింగి గోపాల్, రవికుమార్, కె.వి రావు, చిప్ప నరేష్, రాజయ్య, శ్రీకాంత్ శర్మ, అలీ బేగ్, బాబుదిన్, రాంధాని, ప్రభాకర్, మహమ్మద్ గౌస్, జడల చంద్రశేఖర్, చిరంజీవి,జి.వి.ఎల్ శ్రీనివాస్,టిఆర్ఎస్ రాజు,నరేష్ ,సమ్మయ్య, వీర.రామకృష్ణ, ఎస్కేరియాజ్, కొప్పుల కుమార్, దుర్గ ప్రసాద్, వెంకటేశ్వర్లు, సలగంటి శ్రీనివాస్, వేణుగోపాల్,సారా సమ్మయ్య, బండి సంపత్, రాజారామ్, హరీష్, మోహన్ లాల్, శివరాం, వాసంతిక, ఉమ స్పందన, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే, కలెక్టర్‌లు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:



జనగామ వేదికగా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో కొత్తగూడెం క్రీడాకారుడు బి. శైలేష్ ప్రతిభా ప్రతాపాలు ప్రదర్శించాడు. 12 సంవత్సరాల బాలుర విభాగంలోని కిడ్స్ జావెలిన్ ఈవెంట్‌లో 34.01 మీటర్ల దూరం విసరడంతో బంగారు పతకం సొంతం చేసుకున్నాడు.ఈ విజయం అనంతరం కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శైలేష్‌కి బంగారు పతకం వేసి సన్మానించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె. మహిధర్, జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె. సారంగపాణి, జాతీయ చీఫ్ కోచ్ మరియు ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేశ్ శైలేష్ ప్రతిభను మెచ్చుకున్నారు.క్రీడాకారుడి విజయంలో భాగమైన కోచ్‌లైన మల్లికార్జున్, డి. సుష్మ భాయ్‌లకు కూడా అభినందనలు వెల్లువెత్తాయి.

# ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని

**- సంబంధిత అధికారులను ఆదేశించిన జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం, ఆగస్టు 11 - ప్రభాతవార్త:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

- గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు...

1. జూలూరుపాడు మండలం మాచినేని పేటలో నివాసముంటున్న మూడ్ లచ్చు, అతని భార్య వికలాంగులైన తమకు జీవనాధారం లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని, డిగ్రీ పూర్తి చేసిన తనకు జీవన ఉపాధి కొరకు ఏదైనా ఉద్యోగం కల్పించాలి అని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా ఉపాధి కల్పనాధికారికి ఎండార్స్ చేశారు.

2. చుంచుపల్లిలో నివాసముంటున్న కాకాటి అనూష లైసెన్సు ల్యాండ్ సర్వేయర్‌గా శిక్షణ పూర్తి చేసుకుని ఉన్నానని, చుంచుపల్లి మండలానికి చెందిన తనను అప్రెంటిస్ నిమిత్తం తాళ్లపల్లి మండలానికి కేటాయించారని, ఏడాది వయసున్న పాపతో ఆళ్లపల్లి వెళ్లి రావటానికి ఇబ్బందులకు గురి అవుతున్నానని కావున తనని చుంచుపల్లి మండలానికి దగ్గరగా కేటాయించాలని పరిశీలించి తగు చర్యలు నిమిత్తం భూమి కొలతల శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు.

3. ములకలపల్లి మండలం పూసుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని



ఒట్టు రామవరం గ్రామంలో నివాసముంటున్న కొంతమంది ప్రజలు అంగన్వాడి స్కూల్ కాలనీ నందు మంచినీటి బోరు చెడిపోవడం, మిషన్ భగీరథ నీళ్లు సరిగా రాకపోవడం వలన కాలనీ వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నామని త్రాగునీటి కోసం 1/2 కిలోమీటర్ దూరం వెళ్లి తీసుకొస్తున్నామని కావున తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించి త్రాగునీరుగా అందించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం మిషన్ భగీరథ ఈ ఈ కి ఎండార్స్ చేశారు.

4. మణుగూరు భగత్ సింగ్ నగర్ లో నివాసం కొండేటి రమాదేవి రైల్వే భూ సేకరణలో భాగంగా తమ ఇల్లు కోల్పోయామని, నిరుపేదలైన తాము అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని, రైల్వే ప్యాకేజీలో తమకు ఇల్లు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మణుగూరు తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.

5. పినపాక మండలం ఎల్చి రెడ్డిపల్లి కి గ్రామంలో నివాసముతున్న పాయం కృష్ణ వికలాంగుడు అయిన తనకు నడవడానికి మరియు వ్యాపారం చేసుకోవడానికి అనేక ఇబ్బందులకు గురి అవుతున్నానని, తనకు మూడు చక్రాల వాహనం మంజూరు కొరకు మీ సేవలో దరఖాస్తు చేసుకున్నానని, కావున తనకు వాహనం మంజూరు చెయ్యగలరు అని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మహిళా శిశు మరియు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన పంచాయతీ కార్యాలయంతో పాలనాసేవలు సులభతరం...

**- అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి...**

**- పెండింగులో ఉన్న పంచాయతి భవనాల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తా...**

**- ప్రజల మౌలిక వసతుల కల్పనపై పీఆర్ శాఖ దృష్టిసారించాలి...**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు...**

**- బిక్కుతండా జిపి నూతన కార్యాలయ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే...**

పాల్వంచ టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:

నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ కార్యాలయాలతో పాలన సేవలు సులభతరం అవుతాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బిక్కుతండా గ్రామంల్లో 20 లక్షలతో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే అధికారులు, గ్రామ ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఐజిఎస్,



డిఎంఎఫ్టి, ఎస్డిఎఫ్ తదితర నిధులతో కోట్లాది రూపాయల వ్యయంతో రోడ్లు, డ్రైన్లు నిర్మించడం జరిగిందని, ప్రతిపాదనలు పంపిన అభివృద్ధి పనులను త్వరలో అనుమతులు లభిస్తాయని తెలిపారు. అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. నియోజకవర్గం వ్యాప్తంగా పెండింగులో ఉన్న పంచాయతి భవనాల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల మౌలిక వసతుల కల్పనపై పంచాయతీరాజ్ శాఖ దృష్టిసారించాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ దారా ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏడీఈ అబ్దుల్ రహీం, పంచాయతీరాజ్ డీఈ రామకృష్ణ, ఎంపీఓ, రూరల్ ఎస్ఐ సురేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, ఉప్పుశెట్టి రాహుల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండ వెంకన్న, పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ నాయకులు శనగారపు శ్రీనివాస్ రావు, నరహరి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మద్దుల వీర మోహన్ రావు, జకరయ్య, మాజీ సర్పంచ్ భూక్యా విజయ, వేములపల్లి రాజశేఖర్, పోలబోయిన వెంకటేశ్వర్లు, రెహమాన్, కరీం, లాసింగ్, గురుమూర్తి, భూక్య దేవా, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, కపర్తి వెంకటాచారి, విజయ్, వివిధ శాఖల అధికారులు.. పాల్గొన్నారు.

# ప్రియదర్శిని నయీమ్ పాషా కు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు

**- ప్రధానం చేసిన ఐ ఏ ఎఫ్,జి ఏ ఏ ఎఫ్ ఎస్**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:

కొత్తగూడెం లోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్కె నయీమ్ పాషాకు అమెరికా అప్రూవ్ చేసిన రెండు ప్రతిష్టాత్మక ఫోరమ్‌లు ఐ ఏ ఎఫ్,(ఇంటర్నేషనల్ అక్రిడేషన్ ఫోరమ్) జి ఏ ఏ ఎఫ్ ఎస్(గ్లోబల్ అక్రిడేషన్ అసెస్మెంట్ ఫోరమ్ సిరీస్ ) సంస్థలు ఈ అవార్డు 2025 సంవత్సరానికి గాను ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపిక చేశాయి. ఈ అవార్డును సోమవారం రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి చేతుల మీదుగా అందుకున్నారు. ఖురేషి కార్యాలయం లో ప్రిన్సిపాల్ డాక్టర్ నయీమ్ పాషా



కు శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ ఫైజుద్దీన్, జమీల్ అహ్మద్,ఏ ఐ టీ యు సి నాయకులు బాబు జానీ ఖాన్,తాజుద్దీన్ , జునైద్ ఆలం జర్నలిస్ట్ వహాబ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు అండగా ఉంటాం

**- ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు, ఖమ్మం కార్పొరేటర్ బి. జి. క్లైమెంట్.**

కల్లూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:




నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపల్ కార్మికులకు ఏఐటీయూసీ అండగా ఉంటుందని ఆ సంఘ జాతీయ సమితి సభ్యులు ఖమ్మం నగర కార్పొరేటర్ బి. జి. క్లైమెంట్ భరోసా ఇచ్చారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట నూతనంగా ఏర్పాటుచేసిన ఏఐటియుసి జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఒడల కృష్ణమూర్తి, షేక్ వజీర్ మియ్యా ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐటియుసి రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో సమ్మె చేసిన 1500 మంది మున్సిపల్ కార్మికులను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తొలగించినప్పుడు ఏఐటియుసి అగ్ర భాగాన ఉండి పోరాటం చేసి మరల వారిని తిరిగి విధుల్లోకి తీసుకునేలా కృషి చేసిందన్నారు. గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడినప్పుడు చాలామంది గ్రామపంచాయతీ కార్మికులను చాలా మున్సిపాలిటీలలో తిరిగి తీసుకోలేదని అలాంటి వారి అందరినీ కలుపుకొని హైదరాబాద్ మున్సిపల్ కార్యాలయం మీద ధర్నా చేసి గ్రామపంచాయతీలో పని చేసిన పంచాయితీ కార్మికులు అందరినీ మున్సిపాలిటీ ఉద్యోగులుగా గుర్తించటానికి పోరాటం చేసి సఫలీకృతమైందన్నారు. ఈరోజు గ్రామపంచాయతీలో పనిచేసిన పంచాయతీ కార్మికులు మున్సిపల్ కార్మికులుగా గుర్తింపు పొందారంటే అది కేవలం ఏఐటియుసి చేసిన పోరాట ఫలితమే అన్నారు. పారిశుద్ధ్య పనిచేసే కార్మికులకు ప్రభుత్వమే సేఫ్టీ గార్డ్స్ ను అందించాలన్నారు. అంతేకాకుండా వారికి పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ మరియు 10 లక్షలు లైఫ్ ఇన్సూరెన్స్ ను ప్రభుత్వమే చేర్పించాలన్నారు. ఏఐటియూసీ నాయకత్వాన్ని 103 సిబ్బందికి గాను 100 మంది యూనియన్ లో చేరటం శుభ పరిణామం అన్నారు. నాలుగు లేబర్ కోడ్ అమలును రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని బోనస్, ఇఎస్ఐ చట్టాలలో వేతన సీలింగ్ పరిమితిని పెంచాలన్నారు. తెలంగాణ రాష్ట్ర 2వ పిఆర్సీలో కనీస వేతనం రూ. 26,000/ లుగా నిర్ణయించాలనీ ఆయన అన్నారు. మున్సిపల్ శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు, వృత్తి, నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా, డ్రైవర్లుగా, శానిటరీ ఇన్స్పెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్స్ కల్పించాలని, కార్మికులు మరణిస్తే దహన (మట్టి) ఖర్చులు నిమిత్తం రూ. 30,000/లు ఇవ్వాలని, వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలనీ స్వచ్ఛ ఆటో, అగ్రికల్చర్, హరితహారంలో పనిచేస్తున్న కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలిన్నారు. కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా రూ. 16,600/ల వేతనం చెల్లించాలన్నారు. ఆదివారాలు, పండుగల సందర్భంగా అందరికీ వర్తించేలా సెలవులు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ళ స్థలాలు కేటాయించాలన్నారు. పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, వేము రాంబాబు, దామల దయాకర్, తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఒడల కృష్ణమూర్తి, షేక్ వజీర్ మియా, చింతపల్లి శ్రీను,పి. ప్రకాష్, మోదుగు సీతమ్మ, గొల్లమందల యశోద తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**తల్లాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

తల్లాడలో స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు సోమవారం పండుగ వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. తల్లాడ, బిల్లుపాడు, మల్లారం, వెంగన్నపేట గ్రామాల్లోని పాఠశాలలో నోట్‌బుక్స్ పంపిణీ చేయగా తల్లాడలో రాయల రాము ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. నూతనకల్ నుండి అడపా అనిల్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ర్యాలి తల్లాడ వరకు చేపట్టారు. బిల్లుపాడులో జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయగా, మల్లవరంలో కటికి కిరణ్, వెంగన్నపేటలో ఎక్కిరాల నాగేశ్వరరావు, తల్లాడలో కాపా సుధాకర్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ చేయగా, గొల్లగూడెంలో కాపా సుధాకర్, పినపాకలో గుర్రం శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఎమ్మెల్యే గెలిచిన రెండో సంవత్సరం జన్మదిన వేడుకలకు ప్రత్యేకత సంతరించుకోగా నాయకులు తల్లాడ మండలంలో కార్యక్రమాలు నిర్వహించి సత్తుపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి సన్మానించారు.

## గోపిశెట్టిని పరామర్శించిన తుంబూరు దయాకర్‌రెడ్డి



**తల్లాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

ఇటీవల గుండె బైపాస్ సర్జరీ చేయించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లును మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొడుగునూరి లక్ష్మారెడ్డి, షేక్ ఈసుబ్, షేక్ యాకూబ్‌పాషా తదితరులున్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుకు బిజెపి ఆటంకం

**- కేవీపీఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి నందిపాటి మనోహర్**

**తల్లాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త:**



బీసీ రిజర్వేషన్ బిల్లుకు బిజెపి ఆటంకం కలిగిస్తుందని కేవీపీఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి నందిపాటి మనోహర్ అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలోనీ దొడ్డా కృష్ణయ్య భవనంలో సంఘం మండల నాయకులు మేడి బిక్షం అధ్యక్షతన జరిగిన కెవిపిఎస్ మండల మహాసభ లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై రోజురోజుకి దౌర్జన్యాలు పెట్రేగిపోతున్నాయని అన్నారు. బిజెపి రాజకీయ విధానం దళితులు, బలహీన వర్గాలు, మైనార్టీలకు వ్యతిరేకంగా ఉంటుందని ఈ వాస్తవాన్ని గ్రహించి బిజెపి మనువాద మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని మనోహర్ పిలుపునిచ్చారు.

### కెవిపిఎస్ మండల నూతన కమిటీ 12మందితో ఎన్నిక..

కెవిపిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా కర్లకంటి శ్రీనివాస్, మేడి బిక్షం లతో పాటు మరో 10మంది కమిటీ సభ్యులతో కెవిపిఎస్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు కొలికపోగు సర్వేశ్వరరావు, కోట అశోక్, కెవిపిఎస్ మండల నాయకులు కర్లకంటి శ్రీనివాస్, ఇస్నేపల్లి రవి కుమార్, తెల్లపుట్ట యేసు, అమర్లపూడి భవాని, కొత్తపల్లి మహేష్, కాంపల్లి వీరయ్య, ఇనపనూరి శ్రీనివాస రావు, కిన్నెర వెంకటేష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ పిహెచ్‌సిను సందర్శించిన డాక్టర్ చందు నాయక్



**తల్లాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ చందు నాయక్ సోమవారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిసందర్శించారు. అలాగే బిల్లుపాడు గ్రామంలో జరుగుతున్న ఫీవర్ కేసుల గుర్తింపు సర్వే కార్యక్రమంలో పరిశీలించారు. తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాల నందు నేషనల్ డి వార్మింగ్ కార్యక్రమంను తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ కే ప్రత్యూష ప్రారంభించారు. తల్లాడ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నందు, అంగన్వాడీ కేంద్రాలలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులి పురుగుల నివారణ మందు ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, కమల, ఝాన్సీ లక్ష్మి, భద్రమ్మ, ఐసిడిఎస్ ఎసిడిపిఓ నవ్య శ్రీ, సూపర్వైజర్స్ రాజా రాణి , సత్యవతి, పల్లె దవాఖాన వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

## విద్యార్ధులకు విద్యాసామగ్రి పంపిణీ



**పెనుబల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకల సందర్భంగా మండల పరిధిలోని కరాలపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ సత్తునూరి శ్రీనివాసరావు, అల్ల వెంకటేశ్వరరావు, మాజీ ఉపాధ్యక్షుడు అల్ల కృష్ణయ్య, సత్తునూరి ప్రసాద్, వెంకటరెడ్డి, నర్సి రెడ్డి, పద్దం వెంకటేశ్వర్లు, ఎస్. భాస్కర్ రావు తదితర నాయకులు ముందుండి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్లు, పెన్సిల్స్, ఎగ్జామ్ ప్యాడ్లు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం జన్మదిన కేక్ కట్ చేసి, గ్రామ ప్రజలతో కలిసి ఆనందంగా వేడుకను జరుపుకున్నారు.

## కల్లూరులో ఘనంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి జన్మదిన వేడుకలు



**కల్లూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు సోమవారం కల్లూరు మండల, మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తులపల్లి, కప్పల బంధం, శాంతినగర్, కలాలివాడ, కిష్టయ్య బంజర్, హనుమా తండా, ముచ్చవరం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో మండల కాంగ్రెస్ నాయకులు తక్కెళ్లపాటి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొని స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్ళు, బిస్కెట్ ప్యాకెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు నాడున ఎలాంటి హంగు ఆర్భాటాలకు వెళ్లకుండా ఇలా పిల్లలకు పనికొచ్చేటటువంటి నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేయడం అనేది చాలా ఆనందించదగ్గ విషయం అని, ఎమ్మెల్యే ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు ఉచిత సైకిల్స్ పంపిణీ

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**కరకగూడెం, ప్రభాతవార్త:**

మండలంలోని బట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థినిలకు ఉచిత సైకిల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఐటీసీ యాజమాన్యానికి ఇలాంటి మహోత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టాలని కోరగా అడిగింది తడవుగా మంజూరు చేసిన ఐ టి సి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని ట్రైబల్ విద్యార్థినిలకు 300 వందల సైకిలను అందజేయనున్నారుఅని అన్నారు. ఒక్క సైకిల్ విలువ ఐదువేల రూపాయలు మొత్తం మూడు వందల సైకిళ్లకు గాను 15 లక్షల రూపాయలు అవుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పాఠశాలకు రావడం సులభతరం అవుతుందని ఈ యొక్క కార్యక్రమం ద్వారా



మండలంలోని బట్టుపల్లి పాఠశాలలో 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదివే విద్యార్థినిలకు 10 ఉచిత సైకిళ్లను విద్యార్థినిలకు అందజేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు .అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ మీద ప్రత్యేక దృష్టి సారించిందని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు,విశాలమైన పాఠశాల ప్రాంగణాలు,చక్కని తరగతి గదులు,పౌష్టిక ఆహారం,ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ఇలా మరెన్నో సదుపాయాలని ప్రభుత్వం అందజేస్తుంది ,ఇలాంటి అవకాశాల్ని సద్వినియోగం చేసుకొని మీరు ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు సైకిళ్లను స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు స్థానిక ప్రజాప్రతినిధులు ఐటీసీ సంస్థ యొక్క సామాజిక బాధ్యత కార్యక్రమాన్ని పాయం వెంకటేశ్వర్లు చొరవను ప్రశంసించారు .విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఎల్లవేళలా మీ ఎమ్మెల్యే గా తోడ్పడుతానని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ యొక్క



కార్యక్రమంలో ఐ టి సి అధికారులు, ఎమ్మార్వో గంట ప్రతాప్ ఎంపీడీవో, ఎంపీఓ, ఎంఈఓ మంజుల ,సివిల్ సప్లయిస్ డి టీ శివకుమార్,టీపీసీసీ సభ్యులు చందా సంతోష్ కుమార్, మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.